సాక్షి 24|7

పశ్చిమగోదావరి

ఆదివారం 7-1-2018



వ్యాపారులూ.. బహుపరాక్

- జీఎస్‌టీలో వ్యాపారుల విభజన
- అధికారుల పరిధులపై స్పష్టత

3లో

సీపీఎస్ రద్దు కోరుతూ 9 నుంచి ఆందోళనలు

10లో

LIFE STYLE

- అందుకే సివిల్స్ రాశా
- సోషల్ మీడియాతో యువత పాడైపోతోంది
- కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ ఉండదు
- పుష్కరాల్లో పనిచేయడం దైవసేవ
- సాక్షితో జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్



నాన్నే స్ఫూర్తి

సాక్షి పర్సనల్ టచ్

సాక్షి ప్రతినిధి, ఏలూరు:

నాన్న స్ఫూర్తితో సివిల్స్‌కు ప్రయత్నించాను. మా నాన్నగారు ఫ్యాక్షన్ పడగవిప్పిన సమయంలో రాయలసీమలో పోలీసు అధికారిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన పనితీరు, ఫ్యాక్షన్‌ను అణగదొక్కడానికి ఆయన తీసుకుంటున్న చర్యలు నన్ను పోలీసు కావడానికి ప్రేరేపించాయి. డిగ్రీ చదువుతున్నప్పుడే సివిల్స్‌కు వెళ్లాలన్న నిర్ణయం తీసుకున్నాను. మావోయిస్టు ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పనిచేశాను. అక్కడ యువతను మావోయిజం వైపు నుంచి మళ్లించేందుకు వారికి ఉపాధి కల్పించే దిశగా తీసుకున్న చర్యలు విజయవంతం కావడం నాకు

మిగతా 2వ పేజీలో

రైతులతో ప్రభుత్వం దొంగాట

- పరిహారం తేల్చకుండా సర్వే ఏమిటి?
- చింతలపూడి ఎత్తిపోతల రైతుల ఆందోళన
- పనులు అడ్డుకుంటామని హెచ్చరిక

చింతలపూడి:

చింతలపూడి ఎత్తిపోతల పథకం రైతులతో ప్రభుత్వం దొంగాట ఆడుతోంది. గత నెల 22న అమరావతిలో చింతలపూడి రైతులతో చర్చలు జరిపిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రైతుల ఆమోదంతోనే కాల్వ పనులు ప్రారంభిస్తామని చెప్పి మరుసటి రోజు నుండి కాల్వ సర్వే పనులు చేపట్టడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రభుత్వ కుటిలనీతిని కనిపెట్టిన రైతులు సర్వే పనులను అడ్డుకుని పరిహారం తేల్చకుండా పొలాల్లోకి అడుగు పెట్టవద్దని హెచ్చరించారు. అయినా సర్వే పనులు మాత్రం ఆగలేదు. గత నెల 26న సర్వే పేరుతో రైతులు నాటిన మొక్కజొన్న పంటను తొలగించడంతో రైతులకు, అధికారులకు మధ్య ఘర్షణ తలెత్తింది. చింతలపూడి ఎత్తిపోతల పనులు ప్రారంభించి దాదాపు 9 ఏళ్లు కావస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు. పథకం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు 2018 జూన్ నెలాఖరు నాటికి చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేస్తామని ప్రకటనలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రాజెక్టుల ప్రగతిపై ఇటీవల కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. అందులో ఇరిగేషన్ శాఖ ఇంతవరకు పథకం రెండో దశ డిజైన్లు ఇవ్వలేదని కలెక్టర్ ప్రకటించడంతో పనులు ఎప్పట్లోగా పూర్తవుతుందోనని రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

నిలిచిపోయిన పనులు

ఈ పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో తేడా రావడంతో కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకోవడంతో పనులు నిలిచిపోయి ఏడాదిన్నర కావస్తోంది. ఆగిన పనులను ప్రారంభించకుండా రెండో దశ విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతో గత 8 ఏళ్లుగా అధికారులు భూసేకరణే పూర్తి చేయలేక పోయారు. ఇప్పుడు రైతులకు నష్టపరిహారం విషయం తేల్చకుండా పనులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తాజాగా రూపొందిస్తున్న గుడ్డిగూడెం ఎత్తిపోతల పథకాన్ని మరింత విస్తరించి చింతలపూడి ఎత్తిపోతల కోసం తవ్వుతున్న కాల్వకు అనుసంధానం చేయడం ద్వారా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మరో 2.40 లక్షల ఎకరాలకు సాగునీరు లభించే అవకాశం ఉంది. దీంతో రెండు జిల్లాల్లో 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ కాల్వను విస్తరించడం ద్వారా చింతలపూడి మేజర్ కాల్వ నుండి వేంపాడు మేజర్ కాల్వకు గోదావరి నీటిని మళ్లించడానికి పథకం రూపొందించారు. దీనికోసం చింతలపూడి నుండి కృష్ణ జిల్లా చాట్రాయి మండలం వేంపాడు కాల్వ వద్దకు 14.5 కి.మీటర్లు కాల్వ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అదే విధంగా చింతలపూడి మండలంలో తమ్మిలేరు కాల్వపై అక్విడెక్ట్ నిర్మించడానికి ఇరిగేషన్ మంత్రి ఆదేశాలతో స్థలాన్వేషణ కూడా అధికారులు పూర్తి చేశారు.



యర్రగుంటపల్లి గ్రామం వద్ద ఏడాదిన్నరకు పైగా నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం కాల్వ

నష్ట పరిహారం విషయం తేల్చండి



చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తారో ప్రభుత్వం తేల్చాలి. మాతో చర్చలంటూ కాలయాపన చేస్తూ మరో పక్క సర్వే పనులు చేస్తున్నారు. ఇది తగదు.

– చిట్లూరి అంజిబాబు, రైతు, చింతలపూడి

సర్వే పనులు నిలిపివేయాలి



ప్రస్తుతం జరుగుతున్న సర్వే పనులు నిలిపివేయాలి. పట్టిసీమ తరహాలో ఎకరానికి రూ.30 లక్షలు పరిహారం రైతులకు చెల్లించాలి. అప్పటి వరకు ఎత్తిపోతల కాల్వ తవ్వకం పనులు జరగనివ్వం.

– అబ్బిరెడ్డి విజయప్రకాశరావు, రైతు, కాంతంపాలెం

పంటలు వేసుకోనివ్వాలి



కాల్వ పనులు ప్రారంభించే వరకు మా భూముల్లో పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. రబీలో వేసుకున్న మొక్కజొన్న పంటను యంత్రాల తో తొలగిస్తున్నారు. ఇది అన్యాయం.

– చల్నాటి అనిల్ కుమార్, రైతు, కాంతంపాలెం

నాన్నే స్ఫూర్తి

▶ మొదటి పేజీ తరువాయి

ఇప్పటికీ గుర్తుండిపోయే అంశం. నేడు యువత సోషల్ మీడియా ఉచ్చులో పడి చెడిపోతోంది. సోషల్‌మీడియాలో ఉన్న మంచిని స్వీకరించవచ్చు గాని నేరం ఎలా చేయాలో మీడియాలో చూసి నేర్చుకుని ఆ వైపుగా యువత వెళ్లడం బాధ కలిగిస్తోంది. సోషల్ మీడియాలో వెయ్యి మంది స్నేహితులు ఉండటం కన్నా బయట మంచి స్నేహితులు నలుగురైదుగురు ఉంటే యువత తమ భవితను ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటుందని అభిప్రాయపడుతున్న పశ్చిమగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎం.రవిప్రకాష్ సాక్షి ప్రతినిధితో పంచుకున్న అంతరంగం ఆయన మాటల్లోనే.

కుటుంబ నేపథ్యం : తండ్రి రామచంద్రయ్య రిటైర్డ్ అదనపు ఎస్పీ, తల్లి సరోజనమ్మ, భార్య సుకన్య, కుమారుడు సూర్య

చదువు : డిగ్రీ బీఎస్సీ (పీసీజెడ్) తిరుపతిలో, ఎంఎస్సీ మైక్రో బయోలజీ. డిగ్రీ చదివేనాటి నుంచే సివిల్ సర్వీస్ పట్ల ఆసక్తి, హైదరాబాద్‌లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు శిక్షణ తీసుకున్నాను.

వ్యక్తిగతం: సొంత జిల్లా చిత్తూరు. చదువు అంతా కడప, అనంతపురం, చిత్తూరులోనే సాగింది. నాన్న రామచంద్రయ్య పోలీస్ అధికారిగా పనిచేయటంతో పోలీస్ అవ్వాలనే కోరిక ఉండేది. చేస్తే పోలీస్ అధికారిగానే పనిచేయాలనే లక్ష్యం ఉండేది. అప్పట్లో రాయలసీమలో ఫ్యాక్షన్ అధికంగా ఉండేది. తండ్రి సిన్సియర్ ఆఫీసర్‌గా చేయటంతో అదేస్థాయిలో తానూ చేయాలనే బలమైన కాంక్ష ఉండేది.

కెరీర్ : ఎక్కువగా మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్న తెలంగాణలోనే చేశాను. సిరిసిల్ల, పెద్దపల్లి, తాడిపత్రిలో డీఎస్పీగా పనిచేశా. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో మావోయిస్టు ప్రభావం తీవ్రస్థాయిలో ఉండేది. చాలా ఆపరేషన్స్‌లో పాల్గొన్నా. మావోయిస్టు ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా పనిచేసి మంచి ఫలితాలు సాధించా.

అచీవ్‌మెంట్స్: కఠిన సేవా పతకం 2005లోనూ, ముఖ్యమంత్రి శౌర్యపతకం 2009లోనూ ప్రభుత్వం అందించింది. ఇవికాకుండా అనేక మెడల్స్ అందుకున్నాను.

హాబీలు: షటిల్ బ్యాడ్మింటన్, బుక్ రీడింగ్, స్విమ్మింగ్ అంటే బాగా ఇష్టం. పోలీస్ అధికారిగా బాధ్యతలు చేపట్టటంతో భారత చట్టాలు, జడ్జిమెంట్స్, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ వంటి పుస్తకాలను చదవటం అలవాటయింది. ఇక చార్లెస్ డికిన్స్ రాసిన డేవిడ్ కాపర్‌ఫీల్డ్, డిటెక్టివ్ పుస్తకం షెర్లాక్ హోమ్స్ అంటే చాలా మక్కువ.

'మావూరికి రండి' : సిరిసిల్లలో పనిచేసే రోజులు బాగా సంతృప్తి నిచ్చాయి. యువత మావోయిస్టు భావజాలానికి ప్రభావితులు కాకుండా కట్టడి చేయటం గుర్తుండిపోతుంది. ప్రధానంగా 'మావూరికి రండి' కార్యక్రమం అద్భుతమైంది.



భార్య సుకన్య, కుమారుడు సూర్యతో ఎస్పీ రవిప్రకాష్

సిరిసిల్లలో పనిచేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు భయపడే రోజులవి. గ్రామస్తులే ఉద్యోగులకు రక్షణ వలయంగా ఉండేవారు. ఇళ్లు సైతం అద్దెలు లేకుండా గ్రామస్తులే ఏర్పాటు చేసేవారు. వీఆర్‌వోలు, పంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, వ్యవసాయ శాఖ ఉద్యోగులు ఇలా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు స్వేచ్ఛగా పనిచేసేలా చేయటం మంచి అచీవ్‌మెంట్‌గా మిగిలిపోయింది.

ఫీల్ గుడ్: మారుమూల గ్రామాల్లోని యువతకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి సెక్యూరిటీ గార్డులుగా హైదరాబాద్‌లో ఉద్యోగాలు ఇప్పించాం. 5వేల మంది యువతకు సెక్యూరిటీ గార్డులుగా ఉపాధి కల్పించటం సంతృప్తినిచ్చింది. గుంటూరులో పనిచేసే కాలంలో గిరిజన తండాలోని యువతకు ఉద్యోగ సాధనకు శిక్షణ ఇప్పించా. బీఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్ వంటి ప్రభుత్వ ఉద్యోగాల్లో 100మందికి చోటు కల్పించటం మర్చిపోలేను. చింతూరు, రంపచోడవరంలో జనమైత్రిలో భాగంగా యువతకు ఉపాధి, ఉద్యోగ శిక్షణలు ఇవ్వటం.

భగవంతుడి సేవ: తూర్పుగోదావరి జిల్లాలో మూడేళ్లు పనిచేశా. గోదావరి పుష్కరాల్లో పనిచేశాను. భద్రాచలం నుంచి సఖినేటిపల్లి, అంతర్వేది వరకూ ఉన్న 500 ఘాట్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం (రాజమండ్రి నా పరిధిలోకి రాదు). పుష్కరాల్లో పనిచేయటం, భగవంతుని సేవగా భావించాను.

కలచివేసింది: మహబూబ్‌నగర్‌లో పనిచేసే రోజుల్లో మావోయిస్టులు ఇద్దరు కానిస్టేబుల్స్‌ను చంపటం తీవ్రంగా బాధించింది. కోర్టు సమన్లు ఇచ్చేందుకు వెళ్లిన నిరాయుధులైన కానిస్టేబుళ్లను కిరాతకంగా హతమార్చటం కలచివేసింది. అదేస్థాయిలో విజయవాడ పడమటలో ఒక మహిళను అత్యంత దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేయటం సమాజంలో నైతిక విలువలు దిగజారిపోయాయి అనేందుకు నిదర్శనంగా ఉన్నాయి.

యువతకు సందేశం: సమాజంలో రోజురోజుకూ మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో యువత, విద్యార్థులు పెడదారి పట్టటం ఆందోళన కలిగిస్తోంది. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు యువత తమ శక్తిని వినియోగించాలి. నేడు అధికంగా క్రిమినల్ కేసుల్లో యువత ఉంటోంది. హత్యలు, అత్యాచారాలు, జూదం, ట్రాప్‌లు వంటివాటిలో ఉండడం మానుకోవాలి. క్రిమినల్ కేసులు నమోదైతే భవిష్యత్తు నాశనం అవుతుంది.

వ్యాపారులూ.. బహుపరాక్

- జీఎస్‌టీలో వ్యాపారుల విభజన
- అధికారుల పరిధులపై స్పష్టత
- తనిఖీలకు అధికారుల కార్యాచరణ
- అక్రమ వ్యాపారులపై చర్యలు

ఏలూరు (మెట్రో):

ఒకే చట్టం.. ఒకే పన్ను... ఇదీ జీఎస్‌టీ అమలు చేసినప్పుడు కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ చెప్పిన మాటలు. అయితే ఇప్పటివరకూ జీఎస్‌టీ చట్టం పరిధిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారులు ఎవరు ఏఏ విధులు నిర్వహించాలనే అనేదానిపై స్పష్టత లేకుండాపోయింది. తాజాగా ఈ విధానాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. చట్టం అమల్లోకి వచ్చిన ఆరునెలల తర్వాత స్పష్టత రావడంతో వ్యాపార సంస్థలపై తనిఖీలకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. నూతన విభజన ప్రకారం జీఎస్‌టీ పరిధిలో జిల్లాలో 21,185 మంది వ్యాపారులు ఉన్నారు. వీరిలో 15,543 మంది రాష్ట్ర పరిధిలో, మిగిలిన వారు కేంద్ర ఎక్సైజ్ శాఖ పరిధిలోకి రానున్నారు. వ్యాపారుల అక్రమాలను అడ్డుకునేందుకు జిల్లా వాణిజ్య శాఖాధికారులు వినియోగదారుల అవతారం ఎత్తి బిల్లులు పరిశీలించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

అధికారంపై స్పష్టత

జీఎస్‌టీ అమలు చేసిన ఆరు నెలల తర్వాత కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులను విభజించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఏఏ వ్యాపార సంస్థలను అజమాయిషీ చేయాలో స్పష్టతను ఇస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా శాఖల అధికారులు తనిఖీలకు సమాయత్తమవుతున్నారు.

విభజన నిబంధనలు

వార్షికంగా వ్యాపారి ఎంత టర్నోవర్ చేసారనే దాని ఆధారంగా డీలర్ల విభజనకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకూ దీనిపై స్పష్టత లేకపోవడంతో వ్యాపార వ్యవహారాలను పట్టించుకోవటం మానేశారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు దానిని ఖజానాకు జమచేయకపోవడం, మరికొందరు బిల్లులు లేకుండా జీరో వ్యాపారానికి తెగబడటం వంటివి చోటు చేసుకున్నాయి. కొందరు వ్యాపారులైతే పన్నులు వసూలు చేసి జీఎస్‌టీ లైసెన్సు నంబర్ లేకుండా పాత చట్టాలైన టిన్, వ్యాట్ నంబర్లే కేటాయించి ప్రజల చేతుల్లో బిల్లులు పెట్టి ఆ మేరకు మోసాలకూ పాల్పడిన సందర్భాలూ లేకపోలేదు.



తనిఖీల పరిధులు ఇలా..

వార్షిక టర్నోవర్ రు.1.50 కోట్లలోపు ఉన్న వ్యాపార సంస్థలను 90 శాతం వరకూ రాష్ట్రానికి చెందిన వాణిజ్యపన్నుల అధికారులు, మిగిలిన 10 శాతం వ్యాపార సంస్థలపై కేంద్ర పరిధిలో పనిచేసే సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ టాక్సెస్ అధికారులు అజమాయిషీ చేస్తారు. ఈ 90 శాతం వ్యాపార సంస్థల వివరాలను ఇప్పటికే రాష్ట్ర వాణిజ్య పన్నుల అధికారులకు, మిగిలిన వారి వివరాలను కేంద్ర అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా వార్షిక టర్నోవర్ రు.1.50 కోట్ల పైబడి ఉన్న వ్యాపార సంస్థలను చెరి సమానంగా తనిఖీలు చేసేలా నిర్ణయించారు. ఈ విషయంలో ఏ వ్యాపారి వద్దకైనా ఇరుశాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలకు వెళ్లాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఇకపై కఠిన చర్యలు



జీఎస్‌టీ చట్టం వచ్చినా ప్రభుత్వాన్ని మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకూ వ్యాపారులు ఏమేర వ్యాపారాలు చేశారో పరిశీలిస్తాం. వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుంటే చర్యలు తప్పవు. బిల్లులు తీరు పరిశీలించేందుకు వినియోగదారుల అవతారం ఎత్తుతాం. సర్‌ప్రైజ్ చెకింగ్‌లు నిర్వహిస్తాం. ప్రభుత్వానికి పన్ను ఎగవేస్తే చర్యలు తప్పవు. వ్యాపారుల డేటాను ఇప్పటికే ఆన్‌లైన్‌లో పొందుపరిచాం. వ్యాపారులు సమస్యలపై నేరుగా ఎవరికైనా ఫిర్యాదు చేయవచ్చు.

– తోట రాజశేఖర్, వాణిజ్యపన్నులశాఖ కమిషనర్

రూ.20 వేల వరకు జరిమానా

ఇప్పటివరకూ వ్యాపారులు అడ్డదారుల్లో వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా తప్పుడు బిల్లులు చూపిస్తూ ప్రభుత్వాదాయానికి గండికొట్టే చర్యలకు ఇకపై వాణిజ్య పన్నులశాఖాధికారులు కఠినంగా వ్యవహరించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులే వినియోగదారులుగా మారి వ్యాపారస్తుల వద్ద నుంచి సామాన్యులకు బిల్లులు వస్తున్నాయో, లేదో అనే అంశాలను పరిశీలించనున్నారు. అదేవిధంగా ఆకస్మిక తనిఖీలు చేపడతారు. ఇప్పటికే వాహనాల తనిఖీలు చేస్తున్నారు. జరిమానాలు రు.20 వేల వరకు విధించనున్నారు.

జిల్లాలో 21,185 మంది వ్యాపారులు

పశ్చిమగోదావరి జిల్లాలో జీఎస్‌టీ పరిధిలోకి 21,185 మంది వ్యాపారులు వచ్చారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి 15,543 మందిరానున్నారు. వీరిపై రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ జిల్లా ఉద్యోగులు 300 మంది అజమాయిషీ చేస్తారు. 5,642 మంది వ్యాపారులు కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లనున్నారు. వీరిపై సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగులు అజమాయిషీ చేస్తారు.

కోడిపందేలతో జిల్లాకు చెడ్డపేరు

డీఎస్పీ ప్రభాకర్‌బాబు



కొణితివాడలో పందేల బరుల వద్ద ఫ్లెక్సీలు కట్టి అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ప్రభాకర్‌బాబు, పోలీసులు

వీరవాసరం: కోడిపందేలు, జూదాలు ప్రోత్సహించడం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాకు చెడ్డపేరు వస్తుందని, ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని నరసాపురం డీఎస్పీ టి.ప్రభాకర్‌బాబు సూచించారు. పోలీస్, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వీరవాసరం మండలం కొణితివాడ, నౌడూరు జంక్షన్ తదితర గ్రామాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలు కల్పించారు. సంక్రాంతిని పురస్కరించుకుని కోడపందేలు, పేకాట, గుండాటకు దూరంగా ఉండాలని కోరారు. సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటలను ప్రోత్సహించాలన్నారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రధాన సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు అదుపుచేస్తామని తెలిపారు. పాలకొల్లు రూరల్ సీఐ కె.రజనీకుమార్, వీరవాసరం ఎస్సై ఎన్.శ్రీనివాసరావు, మండల మెజిస్ట్రేట్ ఎం.ముక్కంటి, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, మోగంటి నాగేశ్వరరావు, యరకరాజు చినబాబు, గొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

టిప్పర్ బోల్తా.. తృటిలో తప్పిన ప్రమాదం



కట్టుపాలెంలో రోడ్డు మార్జిన్‌లో బోల్తా కొట్టిన లారీ

యలమంచిలి: మండలంలోని బూరుగుపల్లి వద్ద గ్రోయిన్ పనులకు బండ రాళ్లతో వెళుతున్న టిప్పర్ లారీ శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు కట్టుపాలెం వద్ద వల్లూరు డ్రెయిన్ గట్టున బోల్తా కొట్టింది. లారీలోని బండ రాళ్లు డ్రెయిన్‌లో పడ్డాయి. ఈ ప్రాంతంలో ప్రమాదకర మలుపు ఉండటం, రోడ్డు బీటలు తీయడం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. లారీ రోడ్డుపై తిరగబడి ఉంటే పెనుప్రమాదం జరిగేదని ఆందోళన వ్యక్తం చేశారు.

గ్యాస్ ఏజెన్సీ పేరుతో మోసం

భీమవరం టౌన్: గ్యాస్ ఏజెన్సీ ఇప్పిస్తామంటూ రూ.2 లక్షలు నగదు తీసుకుని వి.కాశీ అన్నపూర్ణ, ఆమె సోదరుడు ఎస్.పరమేష్ తనను మోసగించినట్టు రాయలం గ్రామానికి చెందిన ఎ.చంద్రావతి ఫిర్యాదు చేశారని టూటౌన్ ఏఎస్సై పీటీవీ రమణ శనివారం తెలిపారు. అప్పట్లో తనకు కారు ఇచ్చారని గ్యాస్ ఏజెన్సీ ఇప్పించాక పట్టుకువెళతామని చెప్పి ఇప్పుడు కారు కోసం దౌర్జన్యం చేస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు.

అవమానభారంతో అసువులు బాసి..

- తాడిమళ్లలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య
- దొంగతనం చేశావని మందలించిన గ్రామపెద్దలు

నిడదవోలు రూరల్:

గ్రామపెద్దలు దొంగతనం చేశావని మందలించడంతో అవమాన భారం భరించలేక ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన నిడదవోలు మండలం తాడిమళ్లలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిమళ్ల గ్రామానికి చెందిన కత్తవ చంద్రయ్య (30) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నిజంపూడి వెంకటేశ్వరరావు వద్ద రోజు కూలీగా పనిచేస్తున్నాడు. మృతుడు చంద్రయ్య ఇంటి సమీపంలో నివాసముంటున్న పుల్లా శ్రీను, వల్లపరాయుడు, సురేష్, మామిడిపల్లి రిట్టయ్యకు చెందిన పందెం కోళ్లు, కొబ్బరికాయలను మూడు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. దీంతో చంద్రయ్యతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వాటిని దొంగతనం చేశారని భావించి గ్రామపెద్దలతో సమావేశం ఏర్పాటుచేసి చంద్రయ్యను మందలించారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపం చెందిన చంద్రయ్య గ్రామశివారులోని రైతు వెంకటేశ్వరరావు గేదెల షెడ్డు వద్ద ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం వేలాడుతున్న చంద్రయ్య మృతదేహం చూసి స్థానికులు కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్సై డి.రవికుమార్ మృతుడి భార్య వీరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చంద్రయ్యకు భార్యతో పాటు కుమార్తె ఉంది. ఈ ఘటనతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.





కత్తవ చంద్రయ్య మృతదేహం, విషాదంలో మృతుడి భార్య, కుమార్తె

హత్యగా అనుమానాలు

చంద్రయ్య మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పందెంకోళ్లు, కొబ్బరికాయలు దొంగతనం చేశాడని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మందలించడంతో పాటు వారే హత్య చేసి ఉంటారని ఆరోపిస్తున్నారు. మృతుడికి కనీసం సంతకం కూడా రాదని, అటువంటిది జేబులో చంద్రయ్య రాసినట్టు ఒక లెటర్ ఉందని, దీనిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని మృతుడి అత్తమామలు చెబుతున్నారు. కేసును లోతుగా విచారించి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

ప్రైవేట్ ఉద్యోగులూ.. మీ సెలవులు ఇలా..

నిడమర్రు:

ఎవరికైనా ఉద్యోగంతోపాటు వ్యక్తిగత జీవితమూ ముఖ్యమే. వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు కూడా ఉద్యోగి తగినంత సమయం వెచ్చించాల్సి ఉంటుంది. అందుకోసమే ఉద్యోగులకు సెలవుల విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988 ప్రకారం ప్రైవేట్ సంస్థల్లో కొన్ని రకాల సెలవులు అమలు చేయాల్సి ఉంటుంది. ఆవివరాలు తెలుసుకుందాం.. కనీసం ఏడాదిలో ఏడు రోజులను జాతీయ దినాలు, పర్వదినాల కింద సెలవులు ఇవ్వాలని చట్టం చెబుతోంది. వాటిలో గణతంత్ర దినం, స్వాతంత్ర్య దినం, గాంధీ జయంతికి తప్పనిసరిగా సెలవులు ఇవ్వాలి.



జాతీయ సెలవు దినాలు..
జనవరి 26, ఆగస్ట్ 15, అక్టోబర్ 2

- **వారాంతపు సెలవులు..** వారంలో ఏడు రోజులకుగాను ఒకటి లేదా రెండు రోజులు సెలవుగా ఇస్తుంటారు. కంపెనీ పాలసీని బట్టి ఒకటా రెండా అన్నది ఆధారపడి ఉంటుంది. ఎక్కువ శాతం ఒక్క రోజే సెలవుగా ఉంటుంది.
- **పండగ దినాలు..** వివిధ మతాలకు సంబంధించి ముఖ్యమైన పండగ రోజుల్లోనూ సెలవులు ఉంటాయి.
- **ఎర్న్‌డ్ లీవ్స్/ప్రివిలేజ్ లీవ్స్..** ప్రతి ఉద్యోగికి ఏడాదిలో ఇన్ని రోజులంటూ ఈఎల్స్ ఉంటాయి. గడిచిన ఏడాదిలో ఎన్ని పనిదినాలు ఉద్యోగి పని చేశాడన్న దానిపై ఆధారపడి ఈ సెలవులు ఉంటాయి. ఈఎల్స్‌ను వాడుకోనట్టయితే దాని కింద అదనపు వేతనాన్ని పొందవచ్చు. ఈ సెలవులు వాడుకుంటే ఆరోజుల్లోనూ వేతనాన్ని (మూలవేతనం ప్రకారం) యథావిధిగా పొందవచ్చు. అయితే సెలవులే తీసుకోవాలా? లేక పనిచేసి వేతనాన్ని పొందాలా? అన్నది కంపెనీ అవసరాలపై ఆధారపడి ఉంటుంది.
- **క్యాజువల్ లీవ్..** ఏడాదిలో 12 రోజులు ఈ లీవ్ ఇవ్వాల్సి ఉంటుంది. నెలలో ఇన్ని రోజుల పాటు క్యాజువల్ లీవ్ అని ఇస్తుంటారు. గరిష్టంగా మూడు రోజుల వరకు ఉంటుంది. కొన్ని సంస్థల్లో నెలకు ఒక్కటే క్యాజువల్ లీవ్ అప్లయ్ అవుతుంది.
- **సిక్‌లీవ్/మెడికల్ లీవ్..** కార్యాలయానికి రాలేని అనారోగ్యానికి గురైన పరిస్థితుల్లో వాడుకునేందుకు ఈ లీవ్. తక్కువలో తక్కువ నెలకు ఒక్క రోజైనా సిక్ లీవ్ ఉంటుంది. ఒక నెలలో వాడుకోకపోతే అవసరం ఏర్పడినప్పుడు ఒకటికి మించి వాడుకోవచ్చు. ఈ లీవ్ కింద ఎన్ని రోజులు సెలవులు ఇవ్వాలన్న విషయాన్ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలు నిర్దేశిస్తున్నాయి. మన రాష్ట్రంలో చట్టం ప్రకారం ఏడాదిలో 12 రోజుల వరకు సిక్‌లీవ్ ఇవ్వాల్సి ఉంటుంది.
- **కాంపెన్సేటరీ ఆఫ్(సీఆఫ్)..** సెలవు రోజుల్లో కూడా వచ్చి పని చేసినట్టయితే అందుకుగాను వేతనం చెల్లిస్తారు. లేదా మరో రోజు సెలవు కింద ఇస్తారు. ఈ సెలవునే సీఆఫ్ అంటారు.
- **మెటర్నిటీ లీవ్..** మహిళా ఉద్యోగులు సంతాన అవసరాల కోసం (గర్భధారణ నుంచి డెలివరీ వరకు లేదా మరికొంత కాలం) మెటర్నిటీ లీవ్ ఇస్తుంటారు. ఎంత కాలం అన్నది కంపెనీలను బట్టి మారుతూ ఉంటుంది. కొన్ని ప్రైవేటు కంపెనీలలో వేతనం లేకుండా ఈ లీవ్‌ను మంజూరు చేస్తుంటాయి. గర్భస్రావం అయిన వారికి కూడా ఈ లీవ్ ఇస్తుంటారు. కాకపోతే తక్కువ రోజుల పాటు ఉంటుంది. 1988 ఏపీ యాక్ట్ ప్రకారం కనీసం డెలివరీకి ముందు ఆరు వారాలు డెలివరీ తర్వాత ఆరు వారాలు మెటర్నిటీ లీవ్ ఇవ్వాలి.
- **పేటర్నిటీ లీవ్..** పైన చెప్పుకున్న తరహాలో ఉద్యోగి భార్య డెలివరీ అయిన సందర్భంలో వారి అవసరాలు చూసుకునేందుకు వీలుగా కొన్ని రోజుల పాటు ఉద్యోగులకు ఈ సెలవు ఇస్తుంటారు.
- **క్యారంటైన్ లీవ్..** ఇన్ఫెక్షన్ సంబంధిత వ్యాధికి లోనైన ఉద్యోగి వల్ల ఆవ్యాధి కంపెనీలోని ఇతర ఉద్యోగులకు కూడా వచ్చే ప్రమాదం ఉన్న పరిస్థితుల్లో సదరు ఉద్యోగికి ఈ సెలవు ఇస్తారు.
- **స్టడీ లీవ్..** ఉద్యోగి ఉన్నత చదువులు, వృత్తి పరమైన నాలెడ్జ్ పెంచుకునేందుకుగాను ఈ సెలవు ఇస్తారు. ఈ సెలవులో వేతనం ఉండదు. అంటే ఉద్యోగం విడిచి పెట్టకుండా కొంత కాలం పాటు సెలవు తీసుకుని చదువుకోవచ్చు.
- ఇవే కాకుండా వివిధ రంగాలు, కంపెనీలను బట్టి చైల్డ్ కేర్ లీవ్, హాస్పిటల్ లీవ్, స్పెషల్ డిజెబిలిటీ లీవ్, చైల్డ్ అడాప్షన్ లీవ్, కమ్యుటెడ్ లీవ్, లీవ్ విత్‌అవుట్ పే/లాస్ ఆఫ్ పే (వేతనం లేకుండా తీసుకునే సెలవు) ఇలా భిన్న రకాలు సెలవుల్లో కూడా ఉన్నాయి.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 29.9 | కనిష్టం : 18.2

నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. పిల్లగాలులు వీస్తాయి. పగలు తేమతో కూడిన ఆహ్లాదమైన వాతావరణం.
గరిష్టం 30 డి.సె. కనిష్టం 17 డి.సె.

రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. పగలు తేమతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం.
గరిష్టం 30 డి.సె. కనిష్టం 17 డి.సె.

మంగళ వారం : పిల్ల గాలులు వీస్తాయి. తేమతో కూడిన వాతావరణంతో పగలు ఆహ్లాదం. సాయంత్రం నుంచి ఆకాశం నిర్మలం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 17 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రైల్వే సమాచారం

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం నుంచి విజయవాడ వైపు

ట్రైన్‌నెం	పేరు	నుంచి-వరకు	సమయం
12739	గరీబ్‌రథ్	విశాఖపట్నం– సికింద్రాబాద్	00:13
12703	ఫలక్‌నామా	హౌరా – సికింద్రాబాద్	01:09
11020	కోణార్క్	భువనేశ్వర్ – ముంబై(సీఎస్‌టీ)	02:33
67262	పాసింజర్	రాజమండ్రి – విజయవాడ	04:43
57272	పాసింజర్	రాయగడ – విజయవాడ	05: 00
57232	పాస్ట్‌పాసింజర్	కాకినాడపోర్ట్ – విజయవాడ	07:11
17206	షిర్డీ ఎక్స్‌ప్రెస్	కాకినాడ–సాయినగర్(సోమ, బుధ, శని)	07:58
12841	కోరమాండల్	హౌరా – చెన్నై సెంట్రల్	08:16
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా– హైదరాబాద్	08:27
12805	జన్మభూమి	విశాఖ – సికింద్రాబాద్	09:56
57258	పాసింజర్	కాకినాడ – తిరుపతి	10:23
17221	లోకమాన్య	కాకినాడ–లోకమాన్య(బుధ,శని)	10:28
17240	సింహాద్రి	విశాఖపట్నం– గుంటూరు	11:29
12803	స్వర్ణజయంతి	విశాఖపట్నం– నిజాముద్దీన్(సోమ, శుక్ర)	11:53
22807	ఏపీ ఎక్స్‌ప్రెస్	సంత్రాగచ్చి– చెన్నై(బుధ, శని)	11:57
12863	యశ్వంత్‌పూర్	హౌరా– యశ్వంత్‌పూర్	14:28
57226	పాసింజర్	విశాఖపట్నం– విజయవాడ	14:41
13351	బొకారో	ధన్‌బాద్‌టాటానగర్–అలెప్పీ	15:28
12717	రత్నాచల్	విశాఖపట్నం– విజయవాడ	16:19
18047	అమరావతి	హౌరా–వాస్కోడిగామా(మ,బు,శు,శ)	16:27
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు సిటీ	16:56
17488	తిరుమల	విశాఖపట్నం–తిరుపతి	18:05
12839	మెయిల్	హౌరా – చెన్నై సెంట్రల్	18:16
12842	కోరమాండల్	చెన్నైసెంట్రల్ –హౌరా	18:40
67299	పాసింజర్	రాజమండ్రి–విజయవాడ	18:23
12861	లింక్	విశాఖపట్నం–నిజాముద్దీన్	19:00
12727	గోదావరి	విశాఖపట్నం–హైదరాబాద్	21:28
12737	గౌతమి	కాకినాడ–సికింద్రాబాద్	22:24
12830	సూపర్‌పాస్ట్	భువనేశ్వర్ – చెన్నై(గురు)	22:06
18509	నాందేడ్	విశాఖపట్నం–నాందేడ్(మ,బు,శ)	23:20

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్




మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్



బంగారం (10 గ్రాములు)
(నరసాపురం)
24 క్యారెట్లు రూ. 29,880
22 క్యారెట్లు రూ. 27,980
వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు)
(వెయ్యింటికి)
పాతకాయ రూ. 11,000
కొత్తకాయ రూ. 9,600

సాక్షి

మన ఆచంట

5 పశ్చిమగోదావరి | ఆదివారం | జనవరి | 7 | 2018

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జీఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



బ్యాంకు కిటకిట..
నోట్లకు కటకట

- ఎస్‌బీఐ ఆచంట శాఖ ఖాతాదారుల అవస్థలు
- నగదు విత్‌డ్రా పరిమితితో ఇబ్బందులు
- ఇరుకు భవనంతో ఇక్కట్లు
- గంటల కొద్దీ నిలబడి నిరీక్షణ
- ఎస్‌బీహెచ్ విలీనంతో మరింత పెరిగిన యాతన



ఖాతాదారులతో కిటకిటలాడుతున్న ఆచంట ఎస్‌బీఐ

ఆచంట:

ఖాతాదారుల సేవే మాలక్ష్యం అని చెప్పే బ్యాంకులు వారి అవస్థలు పట్టించుకోవడం లేదనడానికి ఉదాహరణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆచంట బ్రాంచి. నాలుగు దశాబ్దాల కిత్రం ఇక్కడ ఎస్‌బీఐ శాఖ ఏర్పాటైంది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 21 వేల మంది ఖాతాదారులు ఈ బ్రాంచికి ఉన్నారు. దీంతో బ్యాంకు నిత్యం ఖాతాదారులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఇరుకు భవనంలో నడుస్తుండడంతో బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు అవస్థలు తప్పడం లేదు. బ్యాంకుకు పట్టుమని 50 మంది వస్తే లోపల ఉండేందుకు స్థలం సరిపోవడంలేదు. ఒక్కో సారి గంటల కొద్దీ నిలబడవలసిన దుస్థితి. మూడు కౌంటర్లు మాత్రమే నిర్వహిస్తున్నారు. ఇంత పెద్ద బ్రాంచికి కనీసం ఐదు కౌంటర్లు ఉంటే తప్ప పని చకా చకా జరగని పరిస్థితి. ఇక బ్యాంకు మార్టేరు–కోడేరు ఆర్ అండ్ బీ రహదారిని ఆనుకుని ఉండటంతో సైకిళ్లు, మోటారు వాహనాలు నిలుపుకోవడానికి పార్కింగ్‌లేక రోడ్డు మీదే వాహనాలు పార్క్ చేయాల్సి వస్తోంది. దీంతో ఒక్కో సారి ట్రాఫిక్ కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. బ్యాంకులో ఏర్పాటు చేసిన టోకెన్ సిస్టం కూడా ఖాతాదారులకు ఇబ్బందిగామారింది.

ఎస్‌బీహెచ్ విలీనంతో కష్టాలు రెట్టింపు

ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనంతో ఖాతాదారుల కష్టాలు రెట్టింపు అయ్యాయి. విలీనానికి ముందు ఈ ఎస్‌బీఐ శాఖలో 16 వేల ఖాతాలు ఉండేవి. ఎస్‌బీహెచ్ విలీనంతో ఆ బ్రాంచి ఖాతాలు 5 వేలు తోడయ్యాయి. దీంతో ఎస్‌బీఐలో ఖాతాల సంఖ్య 21 వేలకు పెరిగిపోయింది. అసలే సౌకర్యాలు కొరవడిన భవనంతో ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతం ఎస్‌బీఐకి వెళ్లి లావాదేవీలు నిర్వహించాలంటే ఖాతాదారులు భయపడే పరిస్థితి ఏర్పడింది. పనులు మానుకుని బ్యాంకుకు వెళ్లి రావలసి వస్తోంది. రద్దీతో సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగి ఖాతాదారులపై విసుక్కుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఖాతాదారులు–సిబ్బంది మధ్య తరచూ వాగ్వివాదాలు చోటుచేసుకుంటున్నాయి.

నగదుకూ కటకట

కొన్ని రోజులుగా బ్యాంకులో నగదు కష్టాలు రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతం ఎస్‌బీఐలో రోజుకు రూ.5 వేలకు మించి సొమ్ము ఇవ్వడం లేదు. నగదు కోసం రోజుల తరబడి బ్యాంకు చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. ఇక బ్యాంకు ఏటీఎం కూడా కొద్ది రోజులుగా మూసివేశారు. దీంతో ఖాతాదారులు బ్రాంచిలో సౌకర్యాలు లేక.. ఏటీఎంల నుంచి నగదు అందక అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

నగదు కష్టాలు తీర్చాలి



నగదు తీసుకోవడానికి బ్యాంకుకు వెళితే రూ.5 వేలకు మించి ఇవ్వడంలేదు. నేను వృద్ధురాలిని. ఇలా ఎన్ని రోజులు బ్యాంకు చుట్టూ తిరగాలో అర్థం కావడంలేదు. పెనుగొండ మండలం దేవ గ్రామం నుంచి రోజు రూ.50లు ఆటోలకు వెచ్చించి రావలసిన పరిస్థితి. ప్రభుత్వం స్పందించి తక్షణమే నగదు కష్టాలు తీర్చాలి.

– నేతల నాగరత్నం, ఎస్‌బీఐ ఖాతాదారు, దేవ

కనీసం రెండు గంటలు పడుతోంది



ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనంతో ఆచంట ఎస్‌బీఐ బ్రాంచిలో ఖాతాదారులకు కష్టాలు రెట్టింపయ్యాయి. బ్యాంకుకు వెళితే కనీసం రెండు గంటలు పడుతోంది. హెల్ప్ డెస్క్ లేదు. దీంతో సిబ్బంది ఇక్కడ కాదు అక్కడ అంటూ తిప్పుతున్నారు. ఇరుకు భవనం కావడంతో నిలబడడానికి కూడా చోటు లేదు. మోటారు వాహనాలు నిలుపుకోవడానికి స్థలం లేదు.

– షేక్ ముజబుర్ రెహమాన్, ఎస్‌బీఐ ఖాతాదారుడు, ఆచంట

పంచాయతీలో అక్రమాలపై విచారణకు డిమాండ్

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామ పంచాయతీలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ నాయకులు నాగరాజు వెంకట్రామరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుచ్చర్లపాటి వెంకటపతిరాజు, పలువురు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం నెలమూరులో వారు విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో ఇంటి కుళాయి కనెక్షన్లు ఇంచ్చేందుకు కట్టించుకునే డిపాజిట్‌లో లక్షలాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈవిషయమై కొందరు వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇటీవల నిర్వహించిన పంచాయతీ బోర్డు సమావేశానికి తాము వచ్చేసరికే సర్పంచ్ సమావేశాన్ని అర్థంతరంగా ముగించేశారని తెలిపారు. అనుమతి లేకుండా నిర్మించిన కొత్త భవనంలోకి పంచాయతీ కార్యాలయాన్ని మార్చేందుకు ఆ సమావేశంలోనే సర్పంచ్ వర్గీయులు ఏకపక్షంగా తీర్మానం చేసేశారని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీలో జరుగుతున్న అవినీతి, ఏకపక్ష పాలనపై అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కె.సత్యనారాయణరాజు, పి.నరసింహామూర్తి, ఎ.సరోజిని, ఎం.శ్యామల, కె.దుర్గ పాల్గొన్నారు.

నేడు వేడంగిలో రచ్చబండ

పోడూరు: వేడంగిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రచ్చబండ నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రుద్రరాజు శివాజీరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు పాల్గొంటారని ఆయన తెలిపారు. గ్రామప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ తరలిరావాలని శివాజీరాజు ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

విద్యా వ్యవస్థపై ప్రభుత్వం చిన్న చూపు

ఆచంట: విద్యావ్యవస్థను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వైఎస్సార్ సీపీ నాయకుడు అరిగెల సురేష్‌బాబు తదితరులు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి రావలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జన్మభూమి సభల పేరుతో విద్యార్థులను తరలించి వారిని ఇబ్బందులు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలపై ప్రజా ప్రతినిధులు దృష్టిసారించాలని కోరారు.

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలోని నాలుగు గ్రామాల్లో ఆదివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారని ఏఎంసీ చైర్మన్ సాన బోయిన గోపాలకృష్ణ తెలిపారు. మాముడూరు, పెనుమంట్ర, వెలగలవారిపాలెం, జుత్తిగ గ్రామాల్లో సభలు జరుగుతాయని చెప్పారు. ఆయా సభలకు మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరౌతారని వివరించారు.

9న జన్మభూమి సభలు

పెనుగొండ: పెనుగొండ మండలంలో అనివార్య కారణాల వలన వాయిదా పడిన జన్మభూమి సభలను ఈ నెల 9న నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ డీవీఎస్ పద్మిని తెలిపారు. దేవ, మునమర్రు, కొఠాలపర్రుల్లో ఉదయం 9 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని ముఖ్య అతిథిగా మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొంటారన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో వైఫల్యం తప్పలేదు

జన్మభూమి సభలో మంత్రి పితాని

ఆచంట: ఆచంటలో ఇళ్ల స్థలాల పంపిణీలో వైఫల్యం చెందానని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి–మాఊరు కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథి మంత్రి పితాని మాట్లాడుతూ .. ఇండ్ల స్థలాల పంపిణీకి ఇక్కడి రైతులు, భూస్వాములు సహకరించకపోగా కోర్టులకు వెళ్లి ఆటంకాలు కలిగిస్తున్నారన్నారు. వారికి పేదలంటే కరుణలేదన్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించినా భూసేకరణ చేసి సాధ్యమైనంత మందికి సొంత ఇంటిస్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. సభకు పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో మంత్రి అవాక్కయ్యారు.

కొత్తకార్డుల మంజూరుపై కంగుతిన్న మంత్రి..

జన్మభూమి కార్యక్రమంలో ఆచంట లాంటి పెద్ద గ్రామంలో నలుగురికి మాత్రమే కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్టు అధికారులు మంత్రికి వివరించడంతో ఆయన కంగుతిన్నారు. నియోజకవర్గకేంద్రమైన ఆచంటలో కేవలం నలుగురే అర్హులు ఉన్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. అధికారుల పనితీరు బాగాలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా మీరు తప్పుతోవ పట్టించకండి మేము ప్రజలకు జవాబుదారీ తనంగా పని చేస్తున్నామన్నారు. అన్ని పథకాలకు సబంధించి గ్రామంలో అర్హుల జాబితా సిద్ధంచేసి మరో రోజు గ్రామంలో సభ నిర్వహిస్తామని చెప్పి వాయిదావేశారు. దీంతో సంక్షేమ పథకాలు పంపిణీ కార్యక్రమం నిలిచిపోయింది. సర్పంచ్ తిరుపతమ్మ మాట్లాడుతూ స్థానిక సీహెచ్‌సీలో మహిళా వైద్యాధికారిని నియమించాలని, రద్దయిన నరసాపురం–రాజమండ్రి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని, గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ ప్రక్షాళనకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపీపీ మేకా పద్మకుమారి, జెడ్పీటీసీ బండి రామారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు పాల్గొన్నారు.



VEHICLE SALE

■ SALE - A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]

CAR FOR SALE

■ Model No : 2010, AP 31 BE 4129 KM : 1,10,000, Full కండీషన్ గల Indigo కార్ అమ్మకమునకు కలదు. Amount : 2,30,000. Cont : 9866425294. (ఆరవల్లి). [P-926086]



PLOT FOR SALE

■ ఏలూరు శాంతనగర్‌లో బాలకృష్ణ నగర్‌లో ఈస్ట్ ఫేసింగ్ 260 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్ సంప్ర : 9063377737, 8897924449. [P-897190]

■ ఏలూరు తంగెళ్ళమూడి పంచాయితీ ద్వారకానగర్ 2వ రోడ్ (సాయి ద్వారకా స్కూల్ వెనుక) 337 చ॥గ॥ స్థలం అమ్మబడును. సలోకేషన్ : 16.7266944, 81.1006667. సంప్ర : 9959510549. [P-926177]

■ రాజధానిలో 200అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లుమార్కెటింగ్‌సిబ్బందికావలెను9397600348 [G-633]

■ కొవ్వూరు బాలదారి వారి వీధిలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ విఫ్ట్ & కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. సంప్ర : బి.రామకృష్ణ. 8919619582. [P-897101]

■ సంక్రాంతి భోనాంజ. చ॥గ॥3999/-లకే DTCP ప్లాట్లు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ వద్ద & రాజానగరంలో వెంటనే ఇంటి నిర్మాణంనకు అన్ని హంగులతో తక్షణ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం, లోన్‌సౌకర్యం కలదు. సం॥ 95422 65844. [R-301]


■ Rajahmundry 288 sq.yds S/F Plot Clear Title on Danavaipeta Main Road in Between Shop Twills & Arrow. Near□□ to Commercial Tax Office (Jetty Towers) Direct Parties Only. No Brokers. ✆ 79893 42550. [V- 617858]

పండ్లతోట అమ్మకం

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

స్థలం అమ్మకం

■ పాలకొల్లు హౌసింగ్ బోర్డులో తూర్పు ఫేసింగ్ గల 286 చ॥గ॥ మరియు 200 చ॥గ॥ స్థలం అమ్మకం కలదు. సెల్ : 9398969889. [P-880491]





BUSINESS OFFER

■ ప్రముఖ MNC కంపెనీలో P/T & F/T పని చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకోండి. వెంటనే సంప్రదించండి : 96187 76004. [P-926221]

■ శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ నూతనంగా ప్రారంభించబడిన MLM మార్కెటింగ్ ప్లాన్: వీక్లీ అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. హోమ్, కిచెన్, హెల్త్, శారీస్. 1 గ్రా॥ గోల్డ్ అన్ని రకములు లభించును. 70939 62769, 70135 00946. [R-857840]

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

SALES & SERVICE

■ Lohitha Technologies మా వద్ద సిసి కెమేరాలు అమర్చబడును. బయోమెట్రిక్, లాప్ టాప్స్, కంప్యూటర్స్ మావద్ద లభించును. అన్ని రకముల కంపెనీలు సేల్స్ & సర్వీస్ చేయబడును. సంప్ర : 9014622999, 9052022666. [P-897321]

లీజుకు కావలెను

■ Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

బంగారం కొనబడును

■ బ్యాంకులలోను, ప్రైవేట్ సంస్థల లోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. నోఛార్జెస్ స్పాట్ క్యాష్. సంప్ర: 8790624566. [C-699318]

TOURS & TRAVALES

■ 22-3-18 రైలులో 18రో॥ 22క్షే॥ కాశీ, నేపాల్, 12-5-18, 18రో॥ 12క్షే॥ ఛారధామ్, 5-6-18, 16రో॥20క్షే॥ వైష్ణో 26-6-18, 16రో॥ 18క్షే॥ అమరనాథ్ భో॥వ॥తో. మల్లాది శ్రీనివాస్, కొవ్వూరు. 94934 78175. [R-980642]

■ 27/1 గంగాసాగర్ + కామక్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V- 599930]

HEALTH CARE

■ PMP, RMP మెడికల్ ప్రాక్టీషనర్స్ కి ఉచితంగా హోమియో, ఆయుర్వేద చిట్కాలబేసిక్ నాలెడ్జ్ కావాలనుకునేవారు MSR పతంజలి స్టోర్స్ కొత్తరోడ్, తూర్పువీధి, ఏలూరు-1లో సంప్రదించండి. సెల్ : 9618341676. [P-926184]

AYURVEDIC

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 7794009622. [H-684405]

యోగా శిక్షణ

■ AP స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆయుర్వేధ పంచకర్మ మరియు ఉచిత యోగ శిక్షణా తరగతులు భీమవరం ద్వారకాతిరుమలలో నిరుద్యోగ యువతికు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాది అవకాశం కల్పించబడును. సంప్రదించండి : 9441150059 లేదా jobskills.apssbc.in లో నమోదు చేసుకోగలరు. స్వామి వివేకానంద సొసైటి, భీమవరం. . [P-1508]



■ విజయవాడలోని ప్రముఖ Old Age హోమ్‌లో పెద్దవాళ్ళని చూసుకొనుటకు ఆయాలు కావలెను. ✆ 99856 93693 [B-2336]

■ Wanted Telugu Pandit to Teach Telugu VI to X and Primary Teachers to Teach Telugu, English, Maths, Salary Negotiable, VIJAYA E.M.School, Penumantra, W.G.Dst, Cont : 9885347949, e-mail : vijayaskool2004@gmail.com. [P-883299]

■ ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ Wanted Teachers to teach 1 to 5 Classes for all subjects for 6 to 10 Classes Hindi, Biology & Maths Teachers are required Contact : SASI Merit School Streerampuram, Bhimavaram-2, Phone : 9866111699. [P-926150]

■ Wanted Sales Representatives for Reputed Surgical Organization in AP (Attractive Package) Mail your to skms.ag@gmail.com [L-604000]

■ ఏలూరు, ఆకివీడు, భీమవరం జంగారెడ్డిగూడెం, నిడదవోలు బ్యాంక్ ATM నందు చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 40 టు 60 సం॥లోపు సంప్ర : 08812-234428, 9394711998. [P-926185]

■ భీమవరం ప్రముఖ రైస్ మిల్లులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (లోకల్ వారికి ప్రాధాన్యత) 2-3 సం॥లు అనుభవం ఉండాలి. సంప్ర : 9618193396. [P-897274]

■ సేల్స్ మేనేజర్ : డిగ్రీ, వయస్సు 30+ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం సగల వారు మీ రెస్యూమ్‌ని truewell.swathi@gmail.com కు పంపగలరు. సంప్ర : 9394493906 [NA-425]

■ పాలకొల్లులో ప్రముఖ ట్వీల్స్ షోరూంలలో పనిచేయుటకు, మేనేజర్లు సేల్స్‌మెన్స్, సేల్స్ గర్లల్స్, సెక్యూరిటీగార్డ్స్, కావలెను. అనుభవంతో పనిలేదు. 9963462022. [P- 880497]

■ ఆకృతి లేడీస్ షోరూమ్ - తణుకు కొరకు సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, హెల్పర్స్, క్యాసియర్ కావలెను. రాష్ట్రపతి రోడ్, 3వ లైన్, ఫోన్ :8121878129, 08819-221767. [P-926084]

■ ప్రముఖ Telecom కంపెనీలో Marketing రంగంపై ఆసక్తిగల యువకులు (Bike Compulsary) కావలెను. Penugonda, Palakollu Marteru Area లో Attractive Salary Contact : 6281430143. [P-897324]

■ ఏలూరులో నూతనంగా ప్రారంభించబడిన లాడ్జి నందు వర్క్ చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. సంప్ర : 99893 22927, 62810 72355. [P-926182]

■ ఏపీ గవర్నమెంట్‌చే గుర్తింపు పొందిన మా కంపెనీ నందు 7th to PG పాస్ /ఫెయిల్ యువతీ యువకులకు పర్మినెంట్ జాబ్స్ కలవు. జీ: 8,500 నుండి 10,500, రూమ్‌ఫ్రీ + నోఫీజు. 8374424220, 8374954530. [M-598547]

■ ఇంట్లో ఉండి వంటపనిచేయుటకు ఏ బాదరబందీ లేని లేడీ కావలెను. 35 సం॥లోపు విడో / డైవర్సీ వారు సంప్రదించగలరు ✆ 90637 82929 [B-891]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 90636 41171 [R-857699]

■ RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్లు, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. ఎర్త్ ఇన్ యాక్షన్. H.No.107, మున్సిపల్ కాలని, 73860 96289 [R-11055]

■ రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 95051 24000, 95051 25000 [B-0886511]

■ మా సంస్థ తరుపున ఆఫీసు/ఇంటి పనులు చేయుటకు సీ/పురుషులు కావలెను. వయస్సుః 20-40, జీతంః 7000/- నుండి 10,000/- వరకు సంప్ర॥ 73306 93779 [G-455]

■ ఏలూరులోని ప్రఖ్యాత షాపింగ్ మాల్‌కు 10th / ఇంటర్, 5'8", 75Kgs, 4 Yrs Exp గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం. PF, ESI కలవు.ఫ్రీ మీల్స్ + రూం కలవు. ✆ 9490106223. [B-595848]

■ మీ ఇంటివద్దనే వుంటూ రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్స్‌పై అడ్రసులు వ్రాస్తు వారం వారం అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. Ph: 97032 47369 [G-683]

■ గాయత్రి హోం హెల్త్ కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 9542851122, 9542861122. [B-0886512]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులోఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■ జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699306]

■ స్పాట్‌జాయినింగ్‌మీజిల్లాలోగల ప్రముఖ ప్రవేట్ Ltdకంపెనీలలోపనిచేయుటకుసూ॥వైజర్స్, అకౌంటెంట్స్, టీంలీడర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావసౌను. ఆకర్షణీయమైన జీతం. రూం + భోజనంఫ్రీ.Q:5th-డిగ్రీ.9640053166,9640211329 [G-646]

■ SBIలైఫ్‌లో అడ్వైజర్ల నియామకం అ: 10th వయస్సు 30 సం॥పైన రిటైర్డ్స్ ఎంప్లాయిస్, టాక్స్ కన్సల్‌టెంట్, బ్యూటీషియన్స్ RTO ఏజెంట్స్, గృహిణులు, ఆడిటర్స్ కాంట్రాక్టర్స్ పోస్టల్ ఏజెంట్స్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సెల్ : 9502360817. [P-1504]

■ గాయత్రి ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 97051 51122, 9553171122, 97051 31122, 95429 61122. [B-0886508]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి చిన్న పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

8న మీకోసం, డయల్ యువర్ కలెక్టర్ రద్దు

ఏలూరు (మెట్రో): ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి- మా ఊరు కార్యక్రమం సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన మీకోసం, డయల్ యువర్ కలెక్టర్, జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం రద్దు చేసినట్టు కలెక్టర్ కె.భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, తమ వినతుల పరిష్కారం నిమిత్తం ఏలూరు కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.

12న ఏలూరులో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

ఏలూరు (వన్‌టౌన్) : సంక్రాంతి యువజనోత్సవాల్లో భాగంగా ఈ నెల 12న ఏలూరులో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరుగుతుందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఎల్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం అయన ప్రజా సంఘాల సమావేశంలో మాట్లాడుతూ డీవైఎఫ్-ఎస్‌ఎఫ్‌ఐ- ఏఎల్‌డబ్ల్యూఏల ఆధ్వర్యంలో ఏటా ఏలూరులో సంక్రాంతి యువజనోత్సవాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈనెల 12న జిల్లాస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు డి.లక్ష్మణరావు (ఇంటర్నేషనల్ రేటేడ్ ప్లేయర్) 8143561809 నంబర్‌కు సంప్రదించాలన్నారు. కె.సుధాకర్, డీవైఎఫ్ఐ సీహెచ్.భరత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : స్థానిక గాంధీ నగర్ మున్సిపల్ పాఠశాలలో 1969వ సంవత్సర ఎస్‌ఎస్‌ఎల్‌సీ విద్యార్థుల సమ్మేళనం శనివారం స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొని గత అనుభవాలను పంచుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన అనేకమంది హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన నాటి స్నేహితుల క్షేమ సమాచారాలు, కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 50ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు తిరిగి కలుసుకుని ఉత్సాహ వాతావరణంలో గడపడం శుభపరిణామమన్నారు. ఇటువంటి కలయిక వారిలో ఆనందాన్ని నింపుతుందన్నారు. కార్యక్రమాన్ని కన్వీనర్ పుల్లాబొట్ల పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

వేతన వెతలు

- కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలపై ప్రతిష్టంభన
- నాన్‌శాంక్షన్ పోస్టుల పేరుతో నిలిచిన వేతనాలు
- వందకుపైగా అధ్యాపకులపై ప్రభావం


నిడదవోలులో మహిళా జూనియర్ కళాశాల

తణుకు :

అసలే అరకొర జీతాలు.. అవీ సమయానికి రావు.. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిసున్నా కాంట్రాక్ట్ అధ్యాపకులకు మాత్రం రెండు,మూడు నెలలకోసారి విడుదలయ్యేవి. ఇక నుంచి ప్రతి నెల వేతనాలు విడుదల చేస్తామంటూ అధికారులు హడావుడి చేశారు. దీంతో కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు డీడీఓ అధికారాలు బదలాయించారు. ఇక్కడే సమస్య మొదలైంది. ఇప్పటివరకు కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు జిల్లా వృత్తి విద్యాధికారి (డీవీఈవో) ద్వారా జిల్లా ట్రెజరీ కార్యాలయ అధికారులు విడుదల చేసేవారు. ప్రస్తుతం నెలనెలా వేతనాలు జీఓ 197 ప్రకారం సబ్‌ట్రెజరీల ద్వారా నేరుగా అధ్యాపకుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అయితే గతేడాది నవంబర్ 30న ఇంటర్మీడియెట్ విద్యాశాఖ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం కళాశాల పరిధిలోని సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో మాత్రమే వేతనాలు అందజేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే జిల్లాలోని ఆయా కళాశాలల్లో నాన్ శాంక్షన్ పోస్టు పేరును సాకుగా చూపిస్తూ కొందరు అధ్యాపకుల వేతనాలు నిలిపివేశారు. క్యాడర్ స్ట్రెంత్ పూర్తిస్థాయిలో లేకపోవడంతోనే జీతాలు నిలిపివేశామని ట్రెజరీ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రభావం రీజియన్ పరిధిలోని సుమారు వంద మంది అధ్యాపకులపై పడింది.

సంఖ్యపై అయోమయం

జిల్లాలోని మొత్తం 32 జూనియర్ కళాశాల్లో 240 మంది అధ్యాపకులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్నారు. గతంలో సంబంధిత కళాశాలల్లో శాంక్షన్ పోస్టు లేకపోయినా విద్యార్థుల సంఖ్య ఉన్న కళాశాలల్లో అప్పటి ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అధ్యాపకులను నియమించారు. పదేళ్లుగా ఇదే విధానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం నాన్ శాంక్షన్ పోస్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు వేతనాలు నిలిచిపోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో సుమారు 30 మంది వరకు అధ్యాపకులు ఉన్నారు. వీరికి గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కొక్కరికి ప్రభుత్వం నెలకు రూ.27,000 వేతనంగా చెల్లిస్తోంది. మూడు నెలలకు ఒక్కొక్కరికి రూ.81,000 చొప్పున అందాల్సి ఉంది. మరోవైపు రీజియన్ పరిధిలోని ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణా జిల్లాలో ఎంత మంది నాన్‌శాంక్షన్ పోస్టుల్లో కొనసాగుతున్నారనే విషయంపై ఉన్నతాధికారులకు సైతం స్పష్టత లేకపోవడం గమనార్హం. నాన్ శాంక్షన్ పోస్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు డీవీఈఓ ద్వారా జిల్లా ట్రెజరీ అధికారికి వివరాలు అందజేసి వేతనాలు పొందవచ్చని ఉన్నతాధికారులు చెబుతుండగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో చొరవ చూపించడంలేదని అధ్యాపకులు వాపోతున్నారు.

వైఎస్ హయాంలో..

దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతి నెలా ఐదో తేదీలోగా గౌరవ వేతనం చెల్లించేందుకు జీఓ 4271 విడుదల చేశారు. వైఎస్ మృతి అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ జీఓ అమలు చేయలేదు. ఆ జీఓ అమలు చేసి ఉంటే ఇప్పటికే వారికి నెలనెలా వేతనాలు వచ్చి ఉండేవి. కొన్నేళ్లుగా తమకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని చేసిన పోరాటం ఫలితంగా ఇంటర్ బోర్డు కమిషనర్ ఉదయలక్ష్మి గతేడాది నవంబర్ 30న ఆదేశాలు జారీచేశారు. దీని ప్రకారం ప్రతి నెలా ఒకటో తేదీన వీరికి వేతనాలు చెల్లించాల్సి ఉంది. అయితే నాన్ శాంక్షన్ పోస్టుల పేరుతో జిల్లాలోని కొందరు అధ్యాపకులకు వేతనాలు నిలిచిపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే పండగలకు సైతం చేతిలో చిల్లిగవ్వ లేకుండా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా నియమితులైన వారికి ప్రభుత్వం వేసవి సెలవుల్లో జీతాలను చెల్లించదు. జూన్‌లో తిరిగి పూర్వపు కళాశాలల్లో పనిచేస్తుండగా సర్వీసును అక్కడే రెన్యువల్ చేసి వారికి జూన్ నుంచి జీతం చెల్లిస్తుంటారు.

చర్యలు తీసుకోవాలి

ఇప్పటి వరకు నెలనెలా వేతనాలు రాకపోవడంతో కాంట్రాక్ట్ అధ్యాపకులు అభద్రతకు లోనయ్యారు. వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో కుటుంబాలు గడుపుతూ జీవిస్తున్నారు. అయితే నాన్ శాంక్షన్ పోస్టులో పనిచేస్తున్నవారికి సైతం వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.

– జీఎస్ విద్యాసాగర్, కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు, తణుకు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

రీజియన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ప్రతినెలా వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం. అయితే నాన్‌శాంక్షన్ పోస్టుల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల జీతాలు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లాం. త్వరలోనే సమస్య పరిష్కరించి వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

– వైవీ సుబ్బారావు, ఆర్జేడీ, రాజమండ్రి

అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటాం

- 21న తాడేపల్లిగూడెంలో సమావేశం
- మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్


విలేకరులతో మాట్లాడుతున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్

తాడేపల్లిగూడెం రూరల్ : అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ తెలిపారు. శనివారం పట్టణానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లకు న్యాయం చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. ఈనేపథ్యంలోనే కొందరు బాధితులు మృతిచెందారని గుర్తుచేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామంటూ రాష్ట్రవ్యాప్తంగా కౌంటర్లను ఏర్పాటుచేసిందని, వీటి వల్ల ప్రయోజనం శూన్యమని విమర్శించారు. బాధితులు, ఏజెంట్లకు సత్వర న్యాయం చేసేందుకు ఈనెల 21న తాడేపల్లిగూడెం ఎన్‌జీఓ హోమ్‌లో జరుగనున్న సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని చెప్పారు. సమావేశానికి బాధితులు, ఏజెంట్లు విధిగా హాజరుకావాలని కోరారు. ఆయన వెంట మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ననేటి పుష్పరాజు, నియోజకవర్గ కన్వీనర్ గారపాటి నానాజీ, గుండె నగేష్, వర్లి రాజశేఖర్, సుంకర ప్రియబాబు ఉన్నారు.

ఎస్ఆర్‌కేఆర్‌లో స్ఫూర్తి-18 సింపోజియం


ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వచ్చేనెల 1,2 తేదీల్లో స్ఫూర్తి-18 జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జి.పార్థసారథివర్మ తెలిపారు. శనివారం కళాశాలలో సింపోజియం పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 30,31 తేదీల్లో బ్లాక్ చైన్ అండ్ బిట్‌కాన్‌పై రెండు రోజుల సదస్సు ఏర్పాటుచేశామన్నారు. పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ సాగి విఠల్‌రంగరాజు ఆవిష్కరించారు. ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ జీవీ పద్మరాజు, కో–ఆర్డినేటర్స్ డాక్టర్ వి.చంద్రశేఖర్, కె.రఘు, సీతారామరాజు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్ విలీన ప్రతిపాదనకు ఆమోదం

భీమవరం టౌన్: ది.భీమవరం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను తెలంగాణ జగిత్యాలలో గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో విలీనం చేసేందుకు మహా జనసభ ఆమోదించింది. భీమవరం ఐఎంఏ హాల్‌లో శనివారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ కందుల సుబ్బారావు అధ్యక్షతన సాధారణ మహాజన సభ నిర్వహించారు. అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు ఆయన చెప్పారు. బ్యాంక్ కార్యదర్శి నల్లం ఉదయ భాస్కరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో భక్తుల రద్దీ సాధారణం



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి (చినవెంకన్న) ఆలయంలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వల్ప సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు. పండగ రోజులు కావడం వల్ల భక్తుల రద్దీ తక్కువగా ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు. భక్తులు మొక్కుబడులు సమర్పించే కేశఖండనశాల ప్రాంతం, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంట్లు ఇలా అన్ని విభాగాలు భక్తులలేమితో కనిపించాయి. ఆదివారం భక్తుల రద్దీ కాస్త పెరగవచ్చని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.

చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవాలి

పురావస్తుశాఖ కమిషనర్ వాణీమోహన్



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర పురావస్తు, మ్యూజియంశాఖ కమిషనర్ జి.వాణీమోహన్, ప్రొఫెసర్ సుదర్శనరావు తదితరులు

నరసాపురం:

చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉందని రాష్ట్ర పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణీమోహన్ అన్నారు. పట్టణంలోని వైఎన్ కళాశాలలో రెండు రోజులపాటు జరగనున్న ఏపీ చరిత్ర కాంగ్రెస్ సంఘ 42వ మహాసభలను శనివారం ఆమె ప్రారంభించారు. చరిత్రకారులు అందించే పరిశోధనలు, ఆధారాలు భావితరాలకు అవసరమని ఆమె అన్నారు. ప్రస్తుతం పురావస్తుశాఖ ఆధ్వర్యంలో ముమ్మర పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో పోలవరం సమీపంలోని రుద్రకోటలో పురావస్తు తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. విజయవాడలోని మొగల్రాజపురం, ఉండవల్లి గుహలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐసీహెచ్ఆర్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యల్లాప్రగడ సుదర్శనరావు (న్యూఢిల్లీ) సభల ప్రాముఖ్యతను వివరించారు. చరిత్రకారులు భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధుల్లాంటి వారన్నారు.

42 ఏళ్లుగా కార్యక్రమాలు

చరిత్రకారుల సంఘం 1976లో ఏర్పాటయ్యిందని ఏపీ చరిత్ర కాంగ్రెస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకట రామయ్య, వ్యవస్థాపక సభ్యుడు శ్రీవకుళాభరణం రామకృష్ణ వివరించారు. ఏటా మహాసభల్లో చరిత్రకారుల సమస్యలపై చర్చిస్తున్నామన్నారు. వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తమ కళాశాలలో మహాసభలు జరగడం గర్వకారణమన్నారు. ప్రొఫెసర్ సోమశేఖరరావు, కళాశాల ఉపాధ్యక్షుడు జీవీకే రామారావు, కోశాధికారి వై.గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ ఏఆర్ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

Praja Sankalpa Yaatra



• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన



సంకల్పానికి సలాం

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..



...ు చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..



చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏద్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

సీపీఎస్ రద్దు కోరుతూ 9 నుంచి ఆందోళనలు

యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ

ద్వారకాతిరుమల: సీపీఎస్ రద్దు చేసేందుకు సీఎఫ్ఆర్‌డీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం బయటకొస్తున్నట్టు స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఈ నెల 9వ తేదీ నుంచి వివిధ దశల్లో ఆందోళనలను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ తెలిపారు. ద్వారకాతిరుమలలోని యూటీఎఫ్ భవనంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2004 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ విధానంలో ఉద్యోగుల జీత భత్యాల నుంచి 10 శాతం మినహాయిస్తూ, మరో 15 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. అయితే ఈ మొత్తం సొమ్మును ప్రభుత్వం షేర్ మార్కెట్‌లో పెట్టడం ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని పేర్కొన్నారు. అందుకే ఉద్యోగ, ఉపాధ్యాయ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉద్యోగ సంఘాలతో కలసి పెన్షన్ సాధనా సమితిని ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేసేందుకు నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9న అన్ని తాలూక కేంద్రాలు వద్ద, ఫిబ్రవరి 10న అన్ని జిల్లా కేంద్రాల్లోను పెద్ద ఎత్తున ఆందోళనలు చేయనున్నట్టు చెప్పారు. అలాగే సీపీఎస్ విధాన రద్దుపై అసెంబ్లీలో బిల్లు పెట్టించి సహకరించాలని వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పదో పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, నేషనలైజేషన్‌తో ఉన్నత పాఠశాలల్లోను, అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లోను అదనంగా పోస్టులు భర్తీ చేయాలని ఆయన కోరారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్ జగన్మోహన్‌రావు, బి.గంగరాజు, రంగాచార్యులు తదితరులున్నారు.

9న ధర్నాను జయప్రదం చేయండి



ఉపాధ్యాయుల ఐక్యతకు చిహ్నంగా చేతులు కలిపిన పీఆర్‌టీయూ నేతలు

ఏలూరు(ఆర్ఆర్‌పేట) : పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాలను ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేస్తోన్న సీపీఎస్ విధానం ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రూపుమాపి పాత పెన్షన్ విధానాన్ని సాధించే వరకూ పీఆర్‌టీయూ అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో కలిసి విశాల ఐక్య పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు పి.వెంకటేశ్వరరావు, కేవీవీ సుబ్బారావు, పువ్వుల ఆంజనేయులు, మండే సుధాకర్, కేఎం గోపీ, నాగేంద్రసింగ్ పాల్గొన్నారు.

వేడుకగా శ్రీవారి తిరువీధి సేవ

ద్వారకాతిరుమల: ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో శనివారం ఊరేగారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్వామివారికి జరిగిన ఈ ఉత్సవం ఆద్యంతం భక్తులకు నేత్రపర్వమైంది. ఆలయంలో శ్రీవారు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి అర్చకులు విశేష పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణలు, గజసేవ నడుమ స్వామివారి వాహనం ఆలయ ప్రధానరాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధులకు పయనమైంది. గ్రామోత్సవం అనంతరం స్థానిక విలాస మండపంలో అర్చకులు శ్రీవారు, అమ్మవార్లను ఉంచి విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు.



అట్టహాసంగా తొళక్క వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

కొత్తకార్డుల్లో కోత

జిల్లాలో ఈ జన్మభూమిలో కొత్తగా మంజూరు చేసే రేషన్‌కార్డులలో నిబంధనల పేరుతో సుమారు 22 వేల మంది దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. మూడోవంతు వారికే రేషన్‌కార్డులు మంజూరు చేసింది. ఈ నెల 11 వ తేదీ వరకూ జరగనున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో వీటిని పంపిణీ చేయనున్నారు. రేషన్‌కార్డులో పేరు ఉండి పెళ్లయ్యి వేరే కార్డు కోసం దరఖాస్తు చేసినవారికి ఇప్పుడు రేషన్‌కార్డులు ఇవ్వడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హత కలిగినా ఇలా మొండి చేయి చూపడంపై పలువురు పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి ప్రతినిధి, ఏలూరు

- మొత్తం దరఖాస్తుల్లో అధికశాతం తిరస్కరణ
- మూడోవంతు వారికే మంజూరు



జిల్లాలో రేషన్‌కార్డుల కొచ్చిన దరఖాస్తులు	32,794
పూర్తిస్థాయి అర్హత కలిగిన విగా గుర్తింపు	1,821
సాధారణ అర్హత కలిగిన విగా గుర్తింపు	8,457
అర్హత లేనట్టుగా నిర్ధారణ	1,456
ఇప్పటికే లబ్ధిపొందుతున్నారంటూ తిరస్కరణ	21,060
మొత్తంగా మంజూరు చేసిన కార్డులు	10,278

ఇప్పటివరకూ కొత్తరేషన్ కార్డుల కోసం జిల్లాలో 32,794 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో కేవలం 10,278 మందికి మాత్రమే కార్డులు మంజూరయ్యాయి. మిగిలిన వాటిని అనేక కారణాలు చూపించి అనర్హులుగా తేల్చింది. పీపుల్స్ హబ్ డేటా/ఆర్‌టీజీఎస్ కింద ఈ రేషన్‌కార్డుల దరఖాస్తులను ఇంటిగ్రేట్ చేసింది. దీని ఆధారంగా ఎవరికి రేషన్‌కార్డులు ఇవ్వాలనే విషయాన్ని నిర్ధారించింది. ఇందులో 1,821 దరఖాస్తులను పూర్తిస్థాయిలో అర్హత (మోస్ట్ ఎలిజిబుల్)గా గుర్తించింది. మరో 8,457 దరఖాస్తులను అర్హత ఉన్నవాటిగా తేల్చింది.

అవకాశం ఉన్నా..

రాజకీయ పార్టీలు, జన్మభూమి కమిటీలతో సంబంధం లేకుండా అసలు రేషన్ కార్డు లేని వారందరికీ గ్రామసభల్లో నోడల్ అధికారి కొత్త రేషన్‌కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం గతంలో ఆదేశించింది. దీని కోసం ప్రతి నోడల్ అధికారికి కొత్తగా వంద కార్డులు మంజూరు చేసే అధికారాన్ని ఇస్తున్నట్టు తన ఆదేశాల్లో పేర్కొంది. అయితే ఈ ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదు. దరఖాస్తులు తీసుకుని పక్కన పెడుతున్నారు. రేషన్‌కార్డులో పేరు ఉండి పెళ్లి అయ్యి వేరే కార్డు కోసం దరఖాస్తు చేశారని తదితర కారణాలు సాకుగా చూపుతున్నారు. ఇది ఇలా ఉండగా కొత్తకార్డులకు ఈ నెలలో చంద్రన్న సంక్రాంతి కానుక మాత్రమే అందిస్తారు. ఫిబ్రవరి నుంచి ఇతర సరుకులు కూడా ఇస్తారు.

గోదారి.. ఎడారి

- కనుచూపు మేర కానరాని జలాలు
- ఆందోళనలో ఉభయ గోదావరి రైతులు



కొవ్వూరు సమీపంలో గోదావరిలో నీళ్లు లేక నెర్రలు తీసిన నదీ గర్భం



ఇసుక తవ్వకాల వల్ల చిన్న కుంటలో నిలిచిన నీరు



ఇసుక మేటలతో ఎడారిని తలపిస్తున్న గోదావరి

కొవ్వూరు:

ఎన్నడూ లేని విధంగా జనవరి ఆరంభంలోనే గోదావరి జలకళ కోల్పోయింది. అడుగడుగునా మట్టి, ఇసుక మేటలు, రాళ్లురప్పలతో నదీ భూగర్భం నెర్రలు తీసి ఎడారిని తలపిస్తోంది. రబీకి నీటి ఎద్దడి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. పట్టిసీమ నుంచి 106 టీఎంసీల గోదావరి నీళ్లను కృష్ణాకు తరలించి ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టింది. దీనికి తోడు ఇసుక ర్యాంపు కోసం నదీ గర్భంలో అడ్డదిడ్డంగా రోడ్లు వేశారు. వేలాది లారీల రాకపోకలతో రాళ్లు, కంకర మట్టి నదీలో దిగబడ్డాయి. ఫలితంగా కొన్ని చోట్ల నీటి ప్రవాహ గమనం కూడా మారుతోంది. ఉన్న కొద్ది నీళ్లు ఎక్కడికక్కడ గుంతల్లాంటి ప్రదేశాల్లో నిలుస్తున్నాయి. ఉన్న కొద్ది నీరు ఇలా నిల్వ ఉండిపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ ఏడాది రబీ వరి సాగుకు నాట్లు వేసే దశలోనే కష్టాలు తప్పేలా లేవు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్నకాలంలో వ్యవసాయానికి ఎటువంటి గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఉభయగోదావరి జిల్లాల రైతులు ఆందోళన చెందుతున్నారు.

నేడు జిల్లాస్థాయిలో 5కే రన్

- నారాయణపురం బాపిరాజు స్టేడియం నుంచి ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ఉంగుటూరు: మండలంలోని నారాయణపురం చింతలపాటి బాపిరాజు స్టేడియం నుంచి చేబ్రోలు పాత టౌన్ హాలు వరకు జిల్లాస్థాయిలో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి జరిగే 5కే రన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్ తెలిపారు. శనివారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ కొండలరావుతో కలసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శాప్ ఆధ్వర్యంలో జరిగే 5కే రన్ ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ 5కే రన్‌లో పాల్గొని ప్రతిభ చూపిన బాల, బాలికలకు బహుమతులు అందించనున్నట్టు చెప్పారు. ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి రూ.1000 అందిస్తామని తెలిపారు. ఔత్సాహికులు క్రీడా దుస్తులు, బూట్లు ధరించి హాజరు కావాలన్నారు. కలెక్టర్ కె.భాస్కర్, ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, ఇన్‌చార్జి మంత్రి, జిల్లాలో ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. 5కే రన్ నారాయణపురం చింతలపాటి బాపిరాజు స్టేడియం నుంచి మొదలై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వేస్టేషను నుంచి పాత టౌన్ హాలు వరకు, అక్కడ నుంచి అదే మార్గంలో నారాయణపురం తిరిగి వస్తుందన్నారు. జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, ఉంగుటూరు ఈవోపీఆర్డీ చిట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



5కే రన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్ తదితరులు

మ్యూటేషన్ మోత

ఏలూరు (ఆర్ఆర్‌పేట):

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను ఆదాయ వనరులుగా పరిగణిస్తోంది. ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం కావాలన్నా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించకుండా ప్రజలపై ఏ విధంగా భారం మోపుదామా అనే ఆలోచనలో ఉన్నట్టుగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ఇళ్ల స్థలాలు, ఇళ్ల కొనుగోలు సమయాల్లో ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడంపై దృష్టి కేంద్రీకరించింది. గతంలో నామమాత్రంగా ఉన్న మ్యూటేషన్ చార్జీలను విపరీతంగా పెంచేసి ప్రజలపై భారం మోపింది.

- వందల్లో చార్జీలు వేలల్లోకి పెరిగిన వైనం
- ఇళ్లు, ఇళ్ల స్థలాల కొనుగోలు సమయంలో వాత
- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసూళ్లు



రూ.వందల్లో చార్జీలు వేలల్లోకి..

గతంలో మ్యూటేషన్‌కు సంబంధించి రూ.వందల్లో ఉన్న చార్జీలు ఇప్పుడు వేలల్లోకి మారడంతో కక్షిదారులు గగ్గోలు పెడుతున్నారు. అప్పట్లో మ్యూటేషన్ చార్జీలను మున్సిపాలిటీలే వసూలు చేసేవి. అప్పుడు ఆస్తి విలువ రూ.10 లక్షలలోపు ఉంటే రూ.200, రూ.10 లక్షల పైన ఉంటే రూ.500 మ్యూటేషన్ చార్జీలు వసూలు చేసేవారు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 142 ప్రకారం కొన్ని మున్సిపాలిటీల్లో రూ.1 లక్షకు రూ.300 మ్యూటేషన్ చార్జీగా నిర్ణయించారు. దీని ప్రకారం సుమారు రూ. 10 లక్షల ఆస్తి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మ్యూటేషన్ చార్జీగా రూ.3 వేలు చెల్లించాల్సి వస్తోంది.

ఒక్కో మున్సిపాలిటీలో ఒక్కో చార్జీ

ఇదిలా ఉండగా జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో ఈ మ్యూటేషన్ చార్జీలు ఒక్కో విధంగా నిర్ణయించారు. భీమవరంలో 20 లక్షల లోపు స్థిరాస్తికి రూ.1000, ఆపైన ప్రతి లక్షకు రూ.100 చొప్పున మ్యూటేషన్ చార్జీగా వసూలు చేస్తున్నారు. తాడేపల్లిగూడెంలో లక్ష రూపాయల లోపు స్థిరాస్తికి రూ.500, రూ.లక్ష నుంచి రూ. 5 లక్షలలోపు స్థిరాస్తికి 0.3 శాతం, రూ.5 లక్షల నుంచి 10 లక్షల లోపు స్థిరాస్తికి 0.5 శాతం, రూ.10 లక్షల నుంచి 15 లక్షల లోపు ఆస్తికి 0.7 శాతం రూ.15 లక్షల నుంచి 25 లక్షలలోపు స్థిరాస్తికి 0.9 శాతం, రూ.25 లక్షలు పైగా విలువ గల స్థిరాస్తికి 1.10 శాతం మ్యూటేషన్ చార్జీగా నిర్ణయించారు. పాలకొల్లు మున్సిపాలిటిలో రూ.1 లక్ష స్థిరాస్తికి రూ.200, 2 లక్షల వరకూ రూ.300 రూ.3 లక్షల వరకూ రూ.400, 5 లక్షల వరకూ రూ.450, రూ.10 లక్షల వరకూ రూ.800, రూ.10 లక్షలకు పైబడితే ప్రతి లక్షకు అదనంగా రూ.100గా నిర్ణయించారు. నరసాపురం మున్సిపాలిటీలో రూ.1 లక్ష స్థిరాస్తికి రూ.200, రూ.5 లక్షల లోపు రూ.500, రూ.10 లక్షలలోపు రూ.1000, రూ.10 లక్షలకు పైబడిన ప్రతి లక్షకు అదనంగా రూ.100గా నిర్ణయించారు. తణుకు మున్సిపాలిటీకి వచ్చేసరికి స్లాబుల విధానం లేకుండా కేవలం దస్తావేజు విలువపై 0.10 శాతంగా నిర్ణయించగా కొవ్వూరు మున్సిపాలిటీకి సంబంధించి వీటి అన్నింటికంటే అధికంగా మ్యూటేషన్ చార్జీలు నిర్ణయించడం విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ రూ.1 లక్ష విలువ గల స్థిరాస్తికి రూ.1000, 3 లక్షల వరకూ విలువ గల స్థిరాస్తిపై రూ.2 వేలు, రూ.5 లక్షల వరకూ విలువపై రూ.3 వేలు, రూ.10 లక్షల వరకూ గల స్థిరాస్తిపై రూ.4 వేలు, రూ.10 లక్షల పైబడి విలువ గల స్థిరాస్తికి రూ. 5 వేలుగా నిర్ణయించడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

కార్యాలయాల చుట్టూ తప్పని ప్రదక్షిణలు

గతంలో ఆస్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత పేరు మార్పునకు మున్సిపాలిటీకి వెళితే అక్కడ మ్యూటేషన్ చార్జీలు వసూలు చేసి పేరు మార్పు చేసేవారు. కానీ ప్రస్తుతం రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే మ్యూటేషన్ చార్జీలు వసూలు చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అనంతరం కక్షిదారులను పేరుమార్పుకు మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లమని చెబుతున్నారు. కక్షిదారులు దస్తావేజులు తీసుకుని వెళుతున్నా మున్సిపల్ అధికారులు మ్యూటేషన్ చేయడానికి రిజిస్ట్రార్ కార్యాలయం నుండి సర్టిఫికెట్ తేవాలని తిప్పుతున్నారు. రిజిస్ట్రేషన్ అధికారులు మ్యూటేషన్ ఫీజు వసూలు చేసినట్టు దస్తావేజులపైనే రాసేస్తున్నందున ప్రత్యేకంగా సర్టిఫికెట్ ఎలా ఇస్తామని కక్షిదారులను తిప్పి పంపేస్తున్నారు. దీంతో కక్షిదారులు గందరగోళ పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

ఉద్యోగులకు పని భారమే



మ్యూటేషన్ చార్జీలు వసూలు చేయడం, దానిని ప్రతి నెలా ఒక పట్టికలా సిద్ధం చేసి మున్సిపాలిటీలకు పంపడం మా శాఖ ఉద్యోగులకు భారమే. 142 జీఓ ప్రకారం కేవలం నగర, పట్టణ ప్రాంతాల్లోని ఆస్తులకు మాత్రమే మ్యూటేషన్ చార్జీలు వసూలు చేయాల్సి ఉంది. దీని వల్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఏది పట్టణం/నగర ప్రాంతపు ఆస్తో, ఏది గ్రామీణ ప్రాంతపు ఆస్తో స్పష్టంగా తెలుసుకున్న తరువాతే మ్యూటేషన్ చార్జీ వసూలు చేయాల్సి ఉంది.

–పి.విజయలక్ష్మి, జిల్లా రిజిస్ట్రార్, ఏలూరు

విశ్రాంత పోలీస్ అధికారుల సేవలు భేష్

ఎస్పీ ఎం రవిప్రకాష్



విశ్రాంత పోలీస్ అధికారుల సంఘ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎస్పీ

ఏలూరు టౌన్ : ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మూడున్నర దశాబ్దాల పాటు సేవలు అందించిన విశ్రాంత పోలీస్ అధికారులు అభినందనీయులని ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. ఏలూరులో విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి శనివారం ఎస్పీ భూమిపూజ చేశారు. ఈ సమావేశానికి డీవీఎస్‌కే భగవాన్ రాజు అధ్యక్షత వహించగా ఎస్పీ మాట్లాడుతూ విశ్రాంత పోలీస్ అధికారుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రోజూ నడక, వ్యాయామం చేయాలని సూచించారు. సంఘం చేపడుతోన్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. సంఘానికి సంబంధించి తన పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రిటైర్డ్ డీఐజీ రాజారత్నం నాయుడు, పెన్షనర్స్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఆనందరావు, హెడ్ కానిస్టేబుల్ ఎల్.సత్యనారాయణ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అదనపు ఎస్పీ ఎం.మహేష్‌కుమార్, ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ వాసన్, రిటైర్డ్ డీఎస్పీ ఎంవీ నాగేశ్వరరావు, సంఘం కార్యదర్శి ఎస్.దాశరథి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులపై అకృత్యాలను అరికట్టాలి



సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు సన్మాన దృశ్యం

నిడదవోలు : సమాజంలో వృద్ధులపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాల నారాయణమూర్తి కోరారు. పట్టణంలో బీసీ కమ్యూనిటీ హాలులో శనివారం సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. వృద్ధాప్య పింఛన్లు 1000 రూపాయల నుంచి రూ.2,000కు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ వెంపరాల నారాయణమూర్తి, సీహెచ్ పరమేశ్వరరెడ్డి, వీకే వీరారావు, కె.రామచంద్రయ్య, కొండా నిర్మల, ఏఎన్ఎస్ సత్యనారాయణ, అందె రంగారావు, బొబ్బిలి బంగారయ్య, మెంటే సోమేశ్వరావును ఘనంగా సత్కరించారు. నిడదవోలు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొన్నాభక్తుల రామారావు పాల్గొన్నారు.

జన్మభూమిసభల్లో విద్యార్థుల చాకిరీ



ఎల్బీచర్లలో జన్మభూమి సభలో కుర్చీలు మోస్తున్న విద్యార్థులు

నరసాపురం రూరల్: ప్రభుత్వం నిర్వహిస్తోన్న జన్మభూమి –మాఊరు గ్రామ సభలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పాలిట శాపంగా మారాయి. శనివారం మండలంలోని ఎల్బీచర్ల గ్రామంలో జరిగిన జన్మభూమిసభలో కుర్చీలు వేయడం, బల్లలు సర్దటం, నీళ్లివ్వడం వంటి తదితర పనులన్నీ విద్యార్థుల చేత చేయించడం గమనార్హం. సార్వ గ్రామంలోనైతే జన్మభూమి గ్రామ సభను పాఠశాల ఆవరణలోనే నిర్వహించడంతో విద్యార్థులు పాఠాలు వినేందుకు ఇబ్బంది పడ్డారు. ఈ తీరును విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు విమర్శిస్తున్నారు.

పోలవరం అటవీ ప్రాంతం సర్వే

పోలవరం రూరల్: పోలవరం అటవీ ప్రాంతంలో ఉన్న వృక్షాల వివరాలను అటవీ శాఖ సర్వే ఆఫ్ ఇండియా బృందం సభ్యులు సర్వే చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఫారెస్ట్ శాఖ ప్రొటెక్షన్లో భాగంగా బెంగళూరుకు చెందిన అటవీశాఖ అధికారి దుర్గేష్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది వారం రోజులుగా పోలవరం మండలంలోని రెండు ప్రాంతాల్లో పరిస్థితులు పరిశీలించారు. సర్వే వివరాలను బెంగళూరులోని రీజనల్ కార్యాలయంలో రిపోర్ట్ చేస్తారని పోలవరం అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్.దావీదు రాజు శనివారం విలేకరులకు తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని గడ్డపల్లి, ములగలగూడెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కొత్త రకాల చెట్లు ఏమైనా ఉన్నాయా, ఉన్నచెట్లు ఏమైనా అంతరించిపోయాయా, ఆ ప్రాంతంలో వృక్ష సంపద ఎలా ఉందనే వివరాలు సేకరించారు. అలాగే మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్ ఎంతశాతం తీసుకుంటున్నాయి. ఎంత శాతం ఆక్సిజన్ అందిస్తున్నాయి అనే విషయాన్ని పరిశీలించారు. ప్రస్తుతం సర్వే చేసిన ప్రాంతాన్ని తిరిగి మళ్లీ ఐదు సంవత్సరాల తర్వాత ఒకసారి పరిశీలిస్తామన్నారు. అటవీ ప్రాంతంలో పరిస్థితులు, వృక్షాలు, సహజ వాయువు పరిస్థితులపై తుది నివేదికను భారత ప్రభుత్వానికి అందిస్తారన్నారు. నేషనల్ ఫారెస్ట్ ఇన్వెంటరీకి సంబంధించి ఒక బుక్‌లెట్ కూడా విడుదల చేస్తారన్నారు.

బోట్ షికారుకు గ్రీన్‌సిగ్నల్ ఎప్పుడో?

జంగారెడ్డిగూడెం రూరల్:

- జిల్లాలో రెండు నెలలుగా నిలిచిన బోటింగ్
- పర్యాటకుల్లో నిరుత్సాహం

పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించే క్రమంలో ఏర్పాటు చేసిన బోటింగ్ షికారు జిల్లాలో రెండు నెలలుగా నిలిచిపోయింది. బోటింగ్ షికారుపై ఆసక్తి చూపే పర్యాటకులు ఎప్పుడు ప్రారంభిస్తారోనని ఎదురు చూస్తున్నారు. ఇటీవల కృష్ణా నదిలో టూరిజం బోటు బోల్తా పడి సంభవించిన ప్రమాదం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం శాఖ బోటింగ్‌ను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రయివేట్ కంపెనీల నిర్వహణలో సాగే బోటింగ్ షికారును నిలిపి వేశారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో వెళ్లే కొన్ని టూరిజం బోట్లకు అనుమతులు లభించినప్పటికీ పలు కంపెనీల పర్యవేక్షణలో నిర్వహిస్తోన్న బోట్లను తిప్పేందుకు అనుమతులు లభించలేదు. జిల్లాలో మధ్య తరహా ప్రాజెక్టుగా పేరున్న జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం కేకేఎం ఎర్రకాలువ జలాశయం, జిల్లాలోని చించినాడ, యలమంచిలి లంక, కొవ్వూరు వంటి ప్రాంతాల్లో ఉన్న నీటి పరివాహక ప్రాంతాల్లో నిర్వహించే బోటింగ్ షికార్లు నిలిచిపోయాయి. ఇరిగేషన్ శాఖ పరిధిలోని పీడబ్ల్యూడీ అధికారులు బోటింగ్‌కు సంబంధించి రక్షణ చర్యలు తదితర అంశాలను పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సి ఉందని టూరిజం శాఖాధికారులు చెప్పుకొస్తున్నారు.



కొంగువారిగూడెం కేకేఎం ఎర్రకాలువ జలాశయంలో నిలిచిపోయిన బోటు

కోడి పందేల నిషేధంపై విస్తృత ప్రచారం

పెనుగొండ:

కోడిపందేల నిషేధంపై హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో పెనుగొండ మండలంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో ఏటా కోడి పందేల నిర్వహించే ప్రాంతాలైన కోడి పందేల దిబ్బ, వడలి శివారు జాంపేట, దొంగరావిపాలెం, ములపర్రు ప్రాంతాల్లోని బరులలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది హల్ చల్ చేశారు. సాధారణంగా సంక్రాంతికి 10 రోజుల ముందునుంచే కోడి పందేల నిర్వాహకులు బరులు ఏర్పాటు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రెండు శాఖల సిబ్బందితో పెనుగొండ తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, ఎస్సై బీవై కిరణ్‌కుమార్ ఆయా ప్రాంతాల్లో ఏమైనా ఏర్పాట్లు జరుగుతున్నాయా అనేది పరిశీలించారు. పరిసర ప్రాంతాల వారిని పిలిచి కోడి పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చినా, పందేలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం ఉంటే పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు.



కోడి పందేల దిబ్బపై రెవెన్యూ, పోలీసు అధికారులు

గ్రామీణ క్రీడలే ముద్దు

సంక్రాంతికి కోడి పందేలకన్నా గ్రామస్తులు మక్కువ చూపే గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని దేవ సర్పంచ్ వెలిచేటి బాబూరాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం దేవ పంచాయతీలో కోడి పందేల నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంక్రాంతికి కబడ్డీ, వాలీబాల్, స్కైకింగ్ వంటి పోటీలు నిర్వహించి సంబరాలు చేసుకోవాలని సూచించారు. కోడి పందేలలో పాల్గొని చట్ట పరమైన చర్యలకు గురికావద్దని తెలిపారు. ములపర్రు పంచాయతీలోనూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన సదస్సుల్లో ములపర్రు సర్పంచ్ కడలి మంగాదేవి, తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, ఎస్సై బీవై కిరణ్‌కుమార్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోడిపందేల నిర్వాహకులను అరెస్ట్ చేస్తాం

పెనుమంట్ర: కోడి పందేల నిర్వహణకు ఏర్పాట్లు చేసేవారిని ముందస్తుగానే అరెస్ట్ చేస్తామని తహసీల్దార్ పి.వెంకట్రావు తెలిపారు. కోడిపందేలు వేస్తే చేపట్టే చర్యలపై ప్రజల అవగాహన కోసం, నిర్వాహకులకు హెచ్చరిక కోసం పెనుమంట్రలో శనివారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం, కోర్టు ఆదేశాల అమలుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సై జీజే ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో గుర్తించిన 4 కోడి పందేల బరుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. నిర్వాహకులపై నిఘా ఉంచి పందేలను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే రౌడీషీట్లు తెరుస్తాం

సీఐ రజనీకుమార్ హెచ్చరిక

ఆచంట: సంక్రాంతి పండగ ముసుగులో కోడి పందేలు నిర్వహిస్తే బైండోవర్ కేసులు, రౌడీషీట్లు తెరుస్తామని పాలకొల్లు సీఐ కె.రజనీకుమార్ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా ఆచంట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో యువతకు క్రీడలు, కోడేరులో కోడి పందేలపై ప్రజలకు అవగహన సదస్సు శనివారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూ కోడి పందేలపై హైకోర్టు తీర్పును గౌరవించి ప్రతి ఒక్కరూ పందేలు జరగకుండా సహకరించాలని కోరారు. ఇప్పటికే కోడి పందేల నిర్వాహకులను హెచ్చరించామని, బైండోవర్ కేసులు నమోదు చేశామని చెప్పారు. గ్రామాల్లో ఏటా సంక్రాంతికి కోడి పందేలు నిర్వహించే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. యువత చెడు వ్యసనాలు, పెడత్రోవ పట్టకుండా సంక్రాంతి మూడు రోజులు క్రీడలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆచంటలోని ఎమ్వీఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో యువతకు వాలీబాల్, కబడ్డీ పోటీలు పోలీసులు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎస్సై ఏజీఎస్ మూర్తి, ఎమ్వీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, అధ్యాపకులు భగవాన్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు, కోడేరు సర్పంచ్ పెచ్చెట్టి సత్యనారాయణ, టీడీపీ నాయకుడు గణేశుల సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ కోట బులిమారియ్య, కోడేరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఆచంటలో క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న సీఐ రజనీకుమార్, ఎస్సై ఏజీఎస్ మూర్తి

కళలను ప్రోత్సహించాలి



జిల్లా యువజనోత్సవాలకు ఎంపికైన విద్యార్థులు

పెనుగొండ: విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన రీతిలోనే, కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి బొమ్మదేవర ప్రభాకర్ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఉత్తర్వుల మేరకు పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో జోనల్ యువజనోత్సవాలు నిర్వహించారు. జోనల్ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు ఈ నెల 8న ఏలూరు సెయింట్ థెరిస్సా కళాశాలలో జరిగే యువజనోత్సవాలలో పాల్గొనడానికి అర్హత లభిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ నడింపల్లి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యతో పాటు 20కి పైగా అనుబంధ సేవలు తమ కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాల మాజీ సెక్రటరీ కరస్పాండెంట్ పిల్లి పుల్లంశెట్టి, ఎన్ఎస్ఎస్ అధికారులు డీవీఆర్ శ్రీనివాస్, కేవీ సురేష్‌బాబు, టి.దివాకర్, వైఎన్ కళాశాల, ఎస్కేఎస్డీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు. జోనల్ పోటీల్లో ప్రథమ స్థానం పొంది జిల్లా యువజనోత్సవాలకు ఎంపికైన విద్యార్థుల పేర్లు ప్రకటించారు.

సియోను చర్చిలో క్రిస్మస్ వేడుకలు

పెనుగొండ: తామరాడ శివారు మడుగులో సియోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాస్టర్ యేసురత్నం వ్యాక్యోపదేశం చేసి కేక కట్ చేశారు. క్రీస్తు భక్తి కీర్తనలతో చిన్నారులు అలరించారు. యూత్ సభ్యులు గీతాలతో ఏసుక్రీస్తును స్తుతించారు. పాస్టర్లు తానేటి జోయల్, గుత్తుల సాల్మన్ దొర, జ్యోతిబాబు, బాబూరావు, డేవిడ్ పాల్గొన్నారు.


హోలీ ఏంజెల్స్ స్కూల్‌లో సంక్రాంతి శోభ



భోగి మంట వద్ద సిద్ధాంతం హోలీ ఏంజెల్స్ విద్యార్థుల ఆటపాటలు

పెనుగొండ: సిద్ధాంతంలో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. హోలీఏంజెల్స్ స్కూల్ విద్యార్థులు సంక్రాంతికి ముందే స్వాగతం పలికారు. రైతు దుస్తులు, హరిదాసు, సోదెమ్మ వేషధారణలతో అలరించారు. భోగి మంటల సందడి, సంక్రాంతి ముగ్గుల హంగులు, ధాన్యలక్ష్మికి స్వాగతంతో ఆకట్టుకొన్నారు. జడ్పీటీసీ రొంగల రవికుమార్, సర్పంచ్ బిరుదగంటి రత్నరాజు, ఎంపీటీసీ కుక్కల విజయరామకృష్ణ, సెక్రటరీ కరస్పాండెంట్ సంగీతా ప్రకాశ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వీయరక్షణ మెళకువలపై విద్యార్థినులకు శిక్షణ



పెనుగొండలో స్వీయరక్షణ మెళకువలపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

పెనుగొండ: గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,500 మంది విద్యార్థినులకు ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం స్వీయరక్షణ మెళకువలపై శిక్షణ ఇచ్చారు. సంస్థ వ్యవస్థాపకురాలు త్రికళ చెన్న మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలో ఇప్పటి వరకూ 6,000మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఇది వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, పరిధిని పెంచేందుకు బహుళ జాతి సంస్థలు ఆర్థిక తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీకేపీ ఉభయ కళాశాలల ప్రిన్సిపల్స్ ఎన్.సూర్యనారాయణరాజు, ఎన్వీ రమణమూర్తి, అధ్యాపకులు కేవీఆర్ సూర్యనారాయణ, పీవీఎస్ఏవీఎస్ఎస్ వర్మ, కె.సోనికుమార్, రమామణి, ఆర్గనైజేషన్ సభ్యులు దుర్గా ప్రసాద్, మాధురి పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు నోటీసులు ఇవ్వండి

జన్మభూమి గ్రామ సభలో అధికారులకు మంత్రి పితాని ఆదేశం



గవురు జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

పెనుమంట్ర: రొయ్యల చెరువుల వ్యర్థ నీటిని పంటకాలువలోకి వదులుతున్న రైతులకు తక్షణం నోటీసులు ఇవ్వాలని మంత్రి పితాని సత్యనారాయణ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. పోలమూరులో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయనకు పలువురు రైతులు సాగునీటి అడ్డంకులపై గోడు వినిపించారు. మంత్రి స్పందిస్తూ స్థానిక రైతులు చెబుతున్న ప్రాంతంలోని ఆక్వా రైతులందరికీ నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాను కూడా వంతుల వారీ నీటి విడుదలను వ్యతిరేకించానని, త్వరలోనే రోజువారీ నీటి విడుదల అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.


అధికారులు విఫలం

ప్రభుత్వ నిధులు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువచేయడంలో అధికారులు విఫలమౌతున్నారని మంత్రి విమర్శించారు. ఎన్నో గ్రాంటులు తెచ్చినా అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో, సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో అధికారులు, స్థానిక నాయకులు కష్టించి పనిచేయడంలేదన్నారు.

పెనుమంట్ర మండలంలో కొందరు అధికారుల తీరు విసుగు తెప్పిస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు మేనీడి సత్యనారాయణ, వడ్లమూడి ప్రదీప్‌లు గ్రామ సమస్యలను తెలుపుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. ఎఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, ఎంపీపీ కె.సరోజిని, జెడ్పీటీసీ సభ్యుడు సత్తి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ చింతపల్లి రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారులు గంగాచలం, టి.లక్ష్మి, డీసీ చైర్మన్ వెలగల బులిరామిరెడ్డి పాల్గొన్నారు.

గవురులో.. జన్మభూమి గ్రామసభకు సర్పంచ్ కోమటి సత్యవతి అధ్యక్షత వహించారు. ప్రజల నుంచి మంత్రి పితాని సత్యనారాయణ అర్జీలు స్వీకరించారు. గ్రామ నాయకులు భూపతిరాజు రాధాదేవి, సత్తి ఆనందరెడ్డి, వరికూటి కిషోర్ ప్రసంగించారు.

వెండితెర



ఆచంట		
కల్యాణచక్రవర్తి	:	2 కంట్రీస్
వల్లూరు		
విజయకృష్ణ	:	హలో
పాలకొల్లు		
గీతా అన్నపూర్ణ	:	హలో
మారుతి	:	ఒక్కక్షణం
అడబాల స్క్రీన్ 1	:	ఎంసీఏ
అడబాల స్క్రీన్ 2	:	అజ్ఞాతవాసి
శ్రీనివాస డీలక్స్	:	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	:	ఆక్సిజన్
శ్రీనివాస డిజిటల్	:	అదిరింది
రంజని	:	సారథి

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

10th Class Special
Physical Science (EM)

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.
ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:
1. $2AgBr \xrightarrow{Sunlight} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{Sunlight} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{Sunlight} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.


$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 \downarrow + 2NaCl$
(Precipitate)

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is _______ $(FeO_3.XH_2O)$
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{heat} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

పశ్చిమగోదావరి | ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad



Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?


విలియం గ్రే వాల్టర్


రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి




పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి



స్నోఫాల్ – జవాబు – Snowfall

విలువలతో కూడిన విద్య రాణిస్తుంది

ఏలూరు ఆర్‌సీఎం పీఠాధిపతి పొలిమేర జయరావు



డిజిటల్ క్లాస్ రూం, లైబ్రరీలను ప్రారంభిస్తున్న పీఠాధిపతి పొలిమేర జయరావు

కామవరపుకోట: విలువలతో కూడిన విద్య రాణించడంతో పాటు అవగాహన, అభివృద్ధికి వారధిగా నిలుస్తుందని ఆర్‌సీఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు అన్నారు. శనివారం కామవరపుకోట ఆర్‌సీఎం పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబొరేటరీ, అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నారులు ప్రాథమికస్థాయి నుంచి క్రమశిక్షణ, నిరంతర సాధనతో విద్యనభ్యసించాలన్నారు. ఆర్‌సీఎం పాఠశాలల డెప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జి.మోజెస్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న ఆర్‌సీఎం పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు సౌకర్యాలతో పాటు నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణ అందిస్తూ నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జోసి, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఎల్సీ, పాఠశాల సిస్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

భీమవరం: ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భీమవరంలో ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బాడీబిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు పోతురాజు రామకృష్ణ, మారెళ్ల వెంకటేశ్వరరావు వెల్లడించారు. భీమవరంలోని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.గోవిందబాబు కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మెంటేవారితోటలో జరిగే ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. 55 కిలోలు, 60, 65, 70, 75, 80, 85ప్లస్ విభాగాల్లో పోటీలు నిర్వహించి చాంపియన్ ఆఫ్ ది చాంపియన్‌కు రూ.10,116 బహుమతిగా అందజేస్తామన్నారు. 12, 13 తేదీల్లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు, 14న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘ ఆధ్వర్యంలో పట్టణస్థాయి ముగ్గుల, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ నాయకుడు అరుణ్ చెప్పారు.

హేలాపురి విజయభేరి

- ఫ్లో చాంపియన్‌గా ఏలూరు జట్టు
- ఫైనల్‌లో ఓడిన నరసాపురం
- విజేతకు రూ.2 లక్షల ప్రైజ్‌మనీ



హోరాహోరీగా పోటీ పడుతున్న ఏలూరు, నరసాపురం జట్లు



చాంపియన్ జట్టుకు షీల్డ్ అందిస్తున్న జిల్లా కలెక్టర్, శ్రీధర్

ఏలూరు రూరల్: ఫుట్‌బాల్ లీగ్ ఆఫ్ వెస్ట్‌గోదావరి (ఫ్లో) పోటీల్లో ఏలూరు జట్టు విజయకేతనం ఎగరేసింది. శనివారం ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నరసాపురం జట్టును 2–1 స్కోర్‌తో ఓడించి రెండోసారి విజేతగా నిలిచింది. మధ్యాహ్నం 3.45 గంటలకు జరిగిన ఈ మ్యాచ్ ఆద్యంతం అభిమానులను ఆకట్టుకుంది. ప్రథమార్ధంలో నరసాపురం జట్టు ఫార్వర్డ్ ప్లేయర్ హెన్రి గోల్ సాధించి ఏలూరు జట్టును కంగు తినిపించాడు. తేరుకున్న ఏలూరు జట్టు ఒక్కసారిగా వేగం పెంచి నరసాపురం జట్టు గోల్‌పోస్ట్‌పై దాడి చేసింది. 25వ నిమిషంలో ఏలూరు జట్టు ప్లేయర్ ఇమ్రాన్ గోల్ సాధించి స్కోర్ సమం చేశాడు. రెండో అర్ధభాగంలో ఇరు జట్ల ఆటగాళ్లు స్కోర్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. మరో పది నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా ఏలూరు జట్టు ఆటగాడు సాయిరామ్ మరో గోల్ చేసి విజయాన్ని అందించాడు. మూడో సీజన్‌లో రెండో ఫైనల్‌లో సైతం నరసాపురం జట్టు ఏలూరు జట్టు చేతిలో ఓటమి పాలైంది. విజేత జట్టుకు రూ.2 లక్షలు, రన్నరప్‌కు రూ. లక్ష ప్రైజ్ మనీ నిర్వాహకులు అందజేశారు.

గ్రామీణస్థాయిలో అభివృద్ధి

వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్, ఫ్లో చైర్మన్ కోటగిరి శ్రీధర్ కృషి కారణంగా ఫుట్‌బాల్ క్రీడ జిల్లాలో గ్రామీణస్థాయికి వెళ్లిందని కలెక్టర్ కాటంనేని భాస్కర్ కొనియాడారు. బహుమతి ప్రదానోత్సవానికి విచ్చేసిన ఆయన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఫుట్‌బాల్‌లో జిల్లా ఖ్యాతి అంతర్జాతీయస్థాయికి తీసుకెళతామన్నారు. యువ క్రీడాకారులకు అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి, ఉంగుటూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్లు దమ్ము సుహాసిని, పుప్పాల వాసుబాబు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

అలరించిన అంజలి

క్రీడా యాంకర్ అంజలి అభిమానులను అలరించింది. పోటీలు ఆసాంతం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కరేబియన్ దీవుల నుంచి వచ్చిన నైజీరియన్ సింగర్ ఈవ పాడిన తెలుగు పాటలు అభిమానులను అలరించాయి. శైలజ.. శైలజ నీ పేరెందుకు మారిందే శైలజ అంటూ పాడిన పాటకు కుర్రకారులు ఆడి పాడారు.

ఉత్తమ ఆటగాళ్లు వీరే

నెలరోజుల పాటు సాగిన పోటీల్లో ప్రతిభ చాటిన వారికి నిర్వాహకులు పలు అవార్డులు అందజేశారు. బెస్ట్ ఎనర్జిక్ ప్లేయర్‌గా ఏలూరు జట్టు క్రీడాకారుడు ఇమ్రాన్ ఎంపికయ్యారు. ఫైనల్ మ్యాచ్ బెస్ట్ ప్లేయర్‌గా సాయిరామ్(ఏలూరు జట్టు), టాప్‌స్కోరర్‌గా ప్లేయర్ హెన్రి(నరసాపురం జట్టు), బెస్ట్ గోల్‌కీపర్‌గా హరి(నరసాపురం జట్టు) బెస్ట్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా మైకేల్(ఏలూరు జట్టు) ఎంపికయ్యారు.

ప్రారంభమైన అధ్యాపకుల రాష్ట్రస్థాయి షటిల్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని డీఎన్నార్ కళాశాలలో 45వ రాష్ట్రస్థాయి కళాశాల అధ్యాపకుల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల అనుబంధ కళాశాలల నుంచి సుమారు 170 మంది క్రీడాకారులు, 60 టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షకార్యదర్శులు గోకరాజు వెంకటనర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ నిత్యం విద్యాబోధనతో తీవ్ర ఒత్తిడికి గురయ్యే అధ్యాపకులకు షటిల్ టోర్నమెంట్ కొంత ఆటవిడుపులాంటిదన్నారు. ఇరిగేషన్‌శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ పి.హరిబాబు మాట్లాడుతూ అధ్యాపకులు విద్యాబోధనతోపాటు విద్యార్థులు ఫిజికల్ ఫిట్‌నెస్ పొందే విధంగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.రామకృష్ణంరాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బీవీ నర్సింహరాజు, వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణంరాజు, సీహెచ్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..


చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు


ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు


ఏడ్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.